ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 543

ఉదయం

Telephone: 4343

122467

చందా రేట్లు

	పేపెంట్ ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సబ్స్క్రిప్షన్ మనీతో
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

శ్రీ వాణీ సాహిత్య
తెలుగు క్రాస్‌వర్డ్ పజిలు
నెం. 1 కి సమాధానము

అడ్డము: 1. శ్రీ వాణీ సాహిత్య [illegible] 9. [illegible] 11. [illegible] 15. [illegible] 16. [illegible] 18. [illegible] 21. [illegible] 23. [illegible] 24. [illegible] 25. [illegible]

నిలువు: 2. [illegible] 3. [illegible] 4. [illegible] 5. [illegible] 6. [illegible] 10. [illegible] 12. [illegible] 13. [illegible] 14. [illegible] 17. [illegible] 18. [illegible] 19. [illegible] 20. [illegible] 22. [illegible]

సంపుటి 8 :: సంచిక 158 | విజయవాడ, డిసెంబర్ 9, 1967 శనివారం | 6 పేజీలు :: 12 పైసలు

యెమెన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ కయిరో పలాయనం?

సానా నగరంపై రాయలిస్టు దళాలు కాల్పులు జరుపుతున్నట్టు వార్త

రాజధానిలో కర్ఫ్యూ విధించినట్టు టాస్ వార్తా సంస్థ వెల్లడి

ఎడెన్, డిసెంబర్ 8—

యెమెన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ రహమాన్ ఐర్యాని కయిరోను "పలాయనం" చిత్తగించినటు రాయలిస్టు వర్గాల ప్రతినిధి ప్రకటించారు. తాత్కాలిక అధ్యక్షునిగా జనరల్ హస్సన్ అల్-అమ్రి నియమితులయి ట్టు కూడా ఆ ప్రతినిధి వెల్లడించారు.

బీరూట్‌లోని రాయలిస్టు సాంకేతిక వ్యవహారాల మంత్రి హాషెమ్ లెన్ హాషెం ఈ విషయాలను వెల్లడించారు.

యెమెన్ రాయలిస్టు దళాలకు చెందిన అధ్యక్షుడని నిన్న సానాలో ఫైరింగ్ దళంవారు కాల్చివేశారు.

కాల్చివేయబడిన వారి కళేబరాలను పౌరులు వీధులలో ఈడ్చుకొంటు తిప్పుకొళ్ళి తిరిగి ఉంటారు.

తమకు ఒక విదేశం బంగారం, ధనం, ఆయుధాలను సప్లయి చేస్తున్నదని, కాల్చివేయబడిన రాయలిస్టులు కొద్దిపరిచారణ సందర్భంలో అంగీకరించారని సానా రేడియో ప్రకటించింది.

అధ్యక్షుడు రాయలిస్టులను కాల్చివేయవలసిందనే ఉత్తర్వును తాత్కాలిక అధ్యక్షుడు జనరల్ హస్సన్ అల్-అమ్రి ఆమోదించారనికూడా ఆ రేడియో వెల్లడించింది.

యెమెన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ కయిరోను పలాయనం చిత్తగించినట్టు తెలుస్తున్నది. తాత్కాలిక అధ్యక్షునిగా జనరల్ హస్సన్ నియమితులయ్యారు.

యెమెన్ రాజధానిపై కాల్పులు

యెమెన్ రాజధాని సానాపై రాయలిస్టు దళాలు కాల్పులు ప్రారంభించినట్టు రాయలిస్టు ప్రతినిధి ఎటిందారు.

రాయలిస్టులు రిపబ్లిక్‌కు లొంగిపోవలసిందని లేకపోతే సర్వనాశనానికి సిద్ధంకావలసిందని అల్టిమేటం యిచ్చి 40 గంటల గడువును ప్రకటించారు.

సానా ప్రాంతంలో చెలరేగిన పోరాటంలో 300 మంది రిపబ్లికన్ సైనికులు మరణించారు.

అయితే ఈ వార్త యెమెన్ అధికార వర్గాలద్వారా ధృవీకరణ లభించలేదు.

సానాలో కర్ఫ్యూ విధించినట్టు బోయిట్ వారాసంస్థ టాస్ ప్రకటించింది. రాయలిస్టు దళాల దాడిని రిపబ్లికన్ దళాలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నట్టుకూడా టాస్ ప్రకటించింది. సానాలో రిపబ్లికన్ దళాలలోకి వలంటీర్లను సమీకరిస్తున్నట్టు కూడా ఆ వార్తా సంస్థ వెల్లడించింది.

లోకంతీరు

"పండక్కి పట్టు చీర కొంటానని మాట ఇచ్చినమకో. కాని, ఆ మాట ప్రకారం చేస్తానని హామీ ఇవ్వలేదుగా."

"ధరలే వారండి మీరు! మంత్రి కాదగిన లక్షణాలన్నీ మీలో వున్నాయి."

విజయవాడలో మావో పోస్టర్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 8— మావో భావాలను ప్రకటించే ఎర్ర సిరాతో చేతితో వ్రాసిన పోస్టరు నేడు విజయవాడలో ప్రత్యక్షమంగా అనేక భవనాల గోడలపై వెలిశాయి.

"నేటి బెంగాల్ రణరంగం చేసింది" అనే శీర్షికతో మావో ఆలోచనల నుంచి మూడు సూక్తులను ఈ పోస్టర్లలో ప్రచురించారు. మార్క్సిస్టు అధినాయకత్వపు ఒక వార్తా పత్రిక వీటిని ఇటీవల తెలుగులో అనువదించి ప్రచురించింది.

ఈ క్రింది సూక్తులు పోస్టర్‌లో ఉటంకించారు. "రాజకీయాధికారంకుపాకీపట్టనే వచ్చింది." "ప్రజాసైన్యం లేకుండా ప్రజల కేమీవుండదు." "గ్రామీణులు కష్టజీవులు, తుపాకి ఇంలతో మాత్రమే సామ్రాజ్య భూస్వాములను ఓడిస్తారు" మావో.

ఢిల్లీలో ఇంగ్లీషు వ్యతిరేక ఆందోళన

హిందీయేతర ప్రజలపై దౌన్యచర్యలు జరగలేదని లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 8— ఇంగ్లీషు వ్యతిరేక ఆందోళన సందర్భంలో ఢిల్లీలో హిందీయేతర భాషలు మాట్లాడేవారిపై కొట్టినట్టు వచ్చిన వార్తలను హోం శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. శుక్లా నేడు ఖండించారు.

అధికార భాషా సవరణ బిల్లు పరిశీలనకు ప్రక్కకు నెట్టి రాజధానిలో ఇంగ్లీషు వ్యతిరేక ఆందోళనపై లోకసభలో సమస్యలు అత్యవసరంగా ఉద్రేకంతో చర్చ ప్రారంభించినప్పుడు శ్రీ శుక్లా ఈ ప్రకటన చేశారు.

ఢిల్లీ పాలకవ్యవస్థ ఇచ్చిన సమగ్ర వివరణ ప్రకారంగా శ్రీ శుక్లా ఒక ప్రకటన చేస్తూ ఇప్పటిలో పార్లమెంటుకు నివేదించిన వార్తలు పత్రికలలో చదువు మనుగుగా రాష్ట్రపతి పాలన సంఘటనలు కలవని అన్నారు. నిమ్మో అనుచుకున్న విద్యార్థులు నినాదాలు కూడా చేశారని. అయితే హిందీయేతర భాషలు మాట్లాడేవారిపై హింసాత్మక చర్యలు జరిగినే సంఘటనలు ఏవీ లేవని ఆయన వివరించారు.

ఢిల్లీ విద్యార్థులలో కొంత మంది మాత్రమే ఇంగ్లీషు వ్యతిరేక ఆందోళనలో పాల్గొన్నారని, గుడా చర్యలకు దిగినట్లు అన్నారు. మొత్తంమీద ఢిల్లీ పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదని మంత్రి వివరించారు.

నగరంలో శాంతి భద్రతలకు భంగం కలిగించిన వారిపై ప్రభుత్వం చర్య తీసుకొంటున్నదని ఆయన ఎత్తిచూపించారు.

అధికార భాషల సవరణ బిల్లు తుది రూపు తరిగి ప్రవేశపెట్టడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ విషయాన్ని ఇప్పటికే ప్రకటించారని శ్రీ శుక్లా తెలిపారు.

ఇంగ్లీషు వ్యతిరేక ఆందోళన సందర్భంలో హిందీయేతర ప్రజలపై కొట్టినట్టు వచ్చిన వార్తలపై హోం మంత్రి శ్రీ ఎ. పి. శుక్లా ఈ వివరణ ఇచ్చారు.

రాజాజీ 90 వ జన్మదినోత్సవం

మద్రాసు, డిసెంబర్ 8— శ్రీ సి. రాజగోపాలాచారి నేడు తొంబదవ పడిలోకి అడుగుపెట్టారు. వారి మిత్రులు, బంధువులు పూర్వరీతి వారితో ఆయన కుటుంబ సన్నిహితులని శ్రీ నిరంజన్ వర్మ అన్నారు.

తమిళనాడు ఉద్యమకారులను అంతర్జాతీయ ప్రభుత్వం ఈ విషయంపై ముందు

షేక్ అబ్దుల్లాకు పరిమితంగా స్వేచ్ఛ

ఢిల్లీ యూనియన్ ప్రాంతంలో ఇవ్వడానికి ప్రభుత్వ నిర్ణయం

రాజ్యసభలో హోంమంత్రి శ్రీ చావన్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 8—

ఢిల్లీ యూనియన్ ప్రాంతంలో షేక్‌అబులా స్వేచ్ఛగా తిరగడానికి వీలుగా ప్రభుత్వం ఉత్తర్వు చేయడానికి నిర్ణయించిందని నేడు రాజ్యసభలో హోంమంత్రి శ్రీ వై. బి. చావన్ వెల్లడి చేశారు.

ఐతే పత్రికలకు ఎటి ప్రకటనలు చేయడం, బహిరంగ సభలలో ప్రసంగించడం, విదేశీయులతో సంప్రతించడం లేక ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడానికి ప్రభుత్వ అనుమతిని ఆయన పొందివలసిఉంటుంది

షేక్ అబ్దుల్లాపైన తెలిసిన విషయాలలో డిప్యూటి కమిషనర్ అనుమతి పొందాల్సి ఉంటుంది.

షేక్ అబ్దుల్లాపై విధించిన నిర్బంధాలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షించుతూనే వున్నదని శ్రీ చావన్ తెలిపారు.

షేక్ అబ్దుల్లాను ఢిల్లీలో చాలామంది మిత్రులు, బంధువులు వున్నారని వారితో ఆయన కుటుంబ సన్నిహితుడని శ్రీ నిరంజన్ వర్మ అన్నారు.

ఢిల్లీ యూనియన్ ప్రాంతంలో షేక్‌అబులా స్వేచ్ఛగా తిరగడానికి వీలుగా ప్రభుత్వం ఉత్తర్వు చేయడానికి నిర్ణయించిందని నేడు రాజ్యసభలో హోంమంత్రి శ్రీ వై. బి. చావన్ వెల్లడి చేశారు.

ఐతే పత్రికలకు ఎటి ప్రకటనలు చేయడం, బహిరంగ సభలలో ప్రసంగించడం, విదేశీయులతో సంప్రతించడం లేక ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడానికి ప్రభుత్వ అనుమతిని ఆయన పొందివలసిఉంటుంది

షేక్ అబ్దుల్లాపైన తెలిసిన విషయాలలో డిప్యూటి కమిషనర్ అనుమతి పొందాల్సి ఉంటుంది.

షేక్ అబ్దుల్లాపై విధించిన నిర్బంధాలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షించుతూనే వున్నదని శ్రీ చావన్ తెలిపారు.

షేక్ అబ్దుల్లాను ఢిల్లీలో చాలామంది మిత్రులు, బంధువులు వున్నారని వారితో ఆయన కుటుంబ సన్నిహితుడని శ్రీ నిరంజన్ వర్మ అన్నారు.

ఈ విషయంపై ముందు

మిగతా 3 వ పేజీలో

విదేశ నిధుల అక్రమ వినియోగం

నివారణకు సమర్థవంతమైన చర్యలు గైకొనగలమని శ్రీ చావన్ హామీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 8—

ప్రభుత్వంద్వారా కాకుండా ఇతరత్రా విదేశనిధులతో భవిష్యత్తులో అక్రమకలాపాలు కొనసాగకుండా సమర్థవంతమైన చర్యలను రూపొందించడం జరిగగలదని కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు రాజ్యసభలో హామీ నిచ్చారు.

దేశంలో రాజకీయ, విద్య, సాంస్కృతిక కార్యకలాపాలలో విదేశ నిధుల వినియోగంపట్ల సభలో అన్ని వర్గాల సభ్యులు తీవ్ర ఆందోళనను వ్యక్తపరిచారు.

కడిసే ఎన్నికలలో విదేశ నిధుల వినియోగం గురించి వచ్చిన ఆరోపణలను కేంద్ర పరిశోధనసంస్థ విచారణ ప్రస్తుతం పరిశీలనలో వున్నదని శ్రీ చావన్ తెలిపారు.

ఆరోపణలు నిజమైనవని ప్రభుత్వం అభిప్రాయపడితే తప్ప ఆ నివేదికలోని అంశాలను వెల్లడి చేయలేమని మంత్రి చెప్పారు. అయితే ఆ నివేదిక ప్రాతిపదికగా అట్టి కార్యకలాపాల నిలుపుదలను సమర్థవంతంగా గైకొనవలసిన పక్షంలో ప్రభుత్వం రూపొందించగలదని ఆయన స్పష్టం చేశారు.

ఆ నివేదికలో పేర్కొన్న దేశాలు, లేదా విదేశ సంస్థల పేర్లను వెల్లడించడానికి ఆయన నిరాకరించారు.

జాతీయ, సాంస్కృతిక, విద్యా రంగాలలో జోక్యం చేసుకొనడానికి కొన్ని శక్తులు ఎలిచేస్తున్నమాట వాస్తవమని శ్రీ చావన్ అంగీకరించారు.

అమెరికా కేంద్ర గూఢచారి సంస్థకంటే సంస్థలనుంచి ఎట్టి నిధులు తీసుకొనకుండా ప్రజల్లో కొన్ని చర్యలు గైకొన్నదని హోం మంత్రి తెలియజేశారు.

సంస్థలకు విదేశ ప్రభుత్వాల నుంచి వస్తున్న నిధులను గురించి ప్రభుత్వానికి పూర్తిగా తెలుసునని శ్రీ చావన్ అన్నారు. ప్రభుత్వం ద్వారా కాకుండా ఇతరత్రా ఎదైన నిధులు వస్తున్నవేమో ప్రభుత్వం జాగురూకతతో పరిశీలించవలసి వున్నదని హోం మంత్రి చెప్పారు.

అమెరికా గూఢచారి సంస్థ నుంచి నిధులు పొందుతున్న సంస్థలలో శ్రీ అశోక మెహతా, శ్రీ దినేష్‌సింగ్, పండిట్ హృదయనాథ్ కుంజ్రూలకు సంబంధాలు వున్నాయా అని శ్రీ రాజ్‌నారాయణ్, టూపీక గుప్తాలు ప్రశ్నించారు.

సి. ఐ. ఎ. నుంచి నిధులను తీసుకొంటున్న యువజన సంస్థకు శ్రీ దివ్‌సింగ్ నాయకుడని శ్రీరాజ్ నారాయణ్ అన్నారు.

(మిగతా 3వ పేజీలో)

దుర్భిక్ష పరిస్థితులదృష్ట్యా ధాన్యాల నిల్వల హెచ్చింపు

-మంత్రి శ్రీ వి. బి. రాజు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ డిసెంబర్ 8—

నవంబర్ ఒకటవ తేదీ నుంచి డిసెంబర్ అయిదవ తేదీవరకు రాష్ట్రంలో 39,753 టన్నుల బియ్యాన్ని సేకరించినటు సివిల్ సప్లయిస్ మంత్రి శ్రీ వి. బి. రాజు నేడిక్కడ తెలియజేశారు.

తీసివేసి 3,572 టన్నుల కేంద్రంవిలంకు ఎగుమతిచేసి మిగిలిన మొత్తం రాష్ట్రంలో అవసరాలకు వుండడం జరిగిందని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో పెక్కు ప్రాంతాలలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు దృష్ట్యా "ముందు జాగ్రత్తగా నిలవలు" చేయడంలో ప్రభుత్వం బాధ్యత మరింతగా పెరిగిందని ఎత్తిచూపిన ప్రతినిధులతో ఆయన అన్నారు.

ప్రస్తుతపు బఫర్ నిల్వ కాలంలో ఏడు లక్షల టన్నుల బియ్యాన్ని రాబి కాలం మూడులక్షల టన్నుల బియ్యాన్ని సేకరించాలనే లక్ష్యాన్ని పూర్తిచేయాలని ఎక్కువ దృఢనిశ్చయంతో వున్నదని మంత్రి పునరుద్ఘాటించారు.

ఈ సంవత్సరం మార్కెట్‌లోకి సరుకు రావడంలో ఆలస్యం అయిందని, వాటిని కొనగోలు చేయడంలో మిల్లర్లు కూడా పాలుపంచుకొంటున్నారని, బియ్యం ధర ఇంకా హెచ్చుస్థాయిలోనే మిల్లర్లు ఉంచుతూ వుండడం ఇందుకు కారణం కావచ్చునని ఆయన అన్నారు.

ప్రభుత్వ ధాన్య సేకరణ విధానాన్ని పునరద్వాపిస్తూ శ్రీ రాజు, ధర సవరణలు లేని ప్రభుత్వ విధానంలో గానీ ఏ విధమైన మార్పు వుండబోదని స్పష్టం చేశారు.

కరెంట్లను వంటల పరిస్థితిని గురించి, దుర్భిక్ష పరిస్థితులను గురించేతను పరిపాలన సంబంధాలు, రెవెన్యూ బోర్డు కూడా ఈ విషయాన్ని పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

దుర్భిక్ష పరిస్థితిపై 13వ నేడిన మంత్రిమండలి చర్చ

(మిగతా 3 వ పేజీలో)

భాషా విధానం పట్ల వివిధ రాష్ట్రాల వైఖరులు

త్రిభాషాసూత్రానికి ఆంధ్రప్రదేశ్ సుముఖత: ఇంగ్లీషుకు స్వస్తి జరగాలని ఢిల్లీ రాష్ట్రం

న్యూఢిల్లీ, డిసెంబర్ 8—

విద్యా విధానానికి సంబంధించి పార్లమెంటరీ కమిటీ చేసిన సిఫారసులను పురస్కరించుకొని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ అభిప్రాయాలను తెలియజేశాయి.

భారతీయ భాషలు అన్ని స్థాయిలలోను బోధన భాషలుగా వుండాలనే సూత్రాన్ని ఆంధ్రప్రదేశ్ ఆమోదించింది. పట్టభద్రులయిన ఏడుగురు ఎంపిలలో బోధనాభాషగా తెలుగును ప్రవేశపెట్టాలని అది ఆశించుచున్నది.

ప్రస్తుతం అమలులో వున్న త్రిభాషా సూత్రాన్ని కొనసాగించడానికే రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది. త్రిభాషా సూత్రం సంతృప్తికరంగా వున్నప్పుడు అది భారతదేశపు.

గ్రామీణ, పట్టణాలలో ఏకభాషను నిర్బంధం చేయకూడదనుచున్నదని అభిప్రాయపడింది.

మైసూరు ప్రభుత్వ వైఖరి

త్రిభాషా సూత్రం బలవంతపు సంతృప్తికరంగా కొనసాగుచున్నదని మైసూరు ప్రభుత్వం అభిప్రాయపడుచున్నది. అందుచేత కొత్తమార్పులతో దానిని కొనసాగించాలని అది భావిస్తున్నది.

ప్రాంతీయ భాషలలోనే అయిదు. ఆరు తరగతులనుంచి ఇంగ్లీషు హిందీ నిర్బంధంగా బోధించబడాలనేది ఈ మార్పులలో ప్రధానమైనవి.

ప్రైవేటు పట్టాలకు ఐదవతరగతి నుంచి మాత్రమే. అరవ తరగతి నుంచి ప్రాంతీయ భాష నిర్బంధంగా నేర్పబడు నుంచి, దీంతోపాటు అయిదు, ఆరు తరగతులు నుంచి క్రమంగా ఇంగ్లీషు, హిందీ నేర్పబడుతుంది.

పశ్చిమ బెంగాల్

అన్ని స్థాయిలలో విద్యా బోధన ప్రాంతీయ భాషలలో జరగాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం భావిస్తున్నది.

భాషల బోధనకు సంబంధించి ఒకటవ తరగతి నుంచి 12వ తరగతి వరకు నిర్బంధంగా మాతృభాష బోధించాలనే విషయాన్ని ప్రభుత్వం అంగీకరిస్తున్నది. ఉన్నత విద్యకు సంబంధించి ఇంగ్లీషు ప్రాముఖ్యత కొనసాగించడం కాలం మూడవ తరగతి నుంచే ఇంగ్లీషు నిర్బంధం అనే ప్రస్తుత పద్ధతిలో ఎట్టి మార్పు రాదని తెలుస్తున్నది.

పదవ అయిదు సంవత్సరాలలోపు ఏకమిడిల్ తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు హిందీ నిర్బంధంగా ఉండుచుంది. తరువాత అయిదవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు దానిని నిర్బంధం చేయడానికి అవకాశం ఉంది. తరువాత ఎనిమిదవ తరగతిలో అది ఐచ్ఛికం అవుతుంది.

ఢిల్లీ ప్రాంతం వైఖరి

ఇంగ్లీషును పూర్తిగా నిర్మూలించి ఇండిపెండెంట్ ప్రాంతమైన ఢిల్లీ అభిప్రాయపడుతుంది. ఆరవ తరగతి నుంచి సంస్కృతాన్ని అదనపు భాషగా హిందీ అమలుపరచాలని అది భావిస్తున్నది.

భారత ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి
విశాఖపట్నంలో స్నాతకోపన్యాసమిచ్చు
సందర్భంలో వారికి మా హృదయపూర్వక
* సుస్వాగతం *
కొత్త పట్టభద్రులకు మా శుభాకాంక్షలు.
విశాఖపట్నం హోటల్ మర్చంట్స్
అసోసియేషన్,
విశాఖపట్నం.

మనోహరమూ, శాతదనాన్ని పూర్తిగా కాని పట్టుకు. మీ సంతృప్తి కొంత మేలైన పర్టినియా పొగాకులు నిపుణతతో మిశ్రమించబడినవి

చిట్టచివరి వరకూ మంచిది!



గోల్డన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ.

1967 డిసెంబర్ 9 శనివారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
మార్గశిర శుద్ధ అష్టమి
అష్టమి: సా॥ 4.13 పూర్వాభాద్ర: రా॥ 12.27
శేష వర్జ్యం: ఉ॥ 7.21 వరకు

1967 డిసెంబర్ 10 ఆదివారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
మార్గశిర శుద్ధ నవమి
నవమి: సా॥ 5.39 ఉత్తరాభాద్ర: రా॥ 2.32
వర్జ్యం: ఉ॥ 10.53 నుంచి 12.37 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

నదీజలాల వివాదం

కృష్ణా, గోదావరి నదీజలాల వివాదాన్ని నదీజలాల వివాద శాసనం ప్రకారం పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం విముఖం కాదని మొన్న కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావుగారు లోకసభలో ప్రకటించడం ముదావహం.

అయితే, ప్రస్తుతం ఈ వ్యవహారం ప్రధాని సమక్షంలో వుంది. చాల ఆలస్యం జరిగిన తర్వాత ఈ వివాదాన్ని స్వయంగా పరిశీలించడానికి ప్రధాని నిశ్చయించారు. ఆంధ్రప్రదేశ్, మైసూరు, మహారాష్ట్ర ముఖ్యమంత్రులను సమావేశం చేసి ఒకసారి చర్చలు జరిపారు. ఆ చర్చలలో ఎవరి అభిప్రాయాలను వారు వివరించడమే తప్ప, సమాధానం కుదరలేదు. మరొకసారి సమావేశం జరపాలని ప్రధాని ఆలోచిస్తున్నారు.

ఈ లోగా నదీజలాలకు సంబంధించిన వివరాలు కొన్నిటిని నిపుణులచేత సేకరింపజేస్తున్నారు. నదులలో మొత్తం ఏరెంత, దాన్ని పశ్చిమానికి ఎంతవరకు మళ్లించవచ్చు, నాగార్జున సాగర్‌పై ఆంధ్రప్రదేశ్ నిర్మిస్తున్న క్రెస్ గేట్లకు వైసూరు, మహారాష్ట్రాలు తెలుపుతున్న అభ్యంతరాలు ఎంతవరకు సమంజసమైనవి మొదలైన విషయాలు వివాదగ్రస్తమైన నదీజలాలను గురించిన వివరాలు సేకరించడంగానే ప్రధాని ఆధ్వర్యాన తిరిగి సమావేశమై చర్చలు జరుపుతారు.

ఆ చర్చలు కూడా విఫలమైతే, అప్పుడు అనివార్యంగానే ఈ సమస్యను రాష్ట్రాంతర్మధ్య నదీజలాల వివాదాలకు సంబంధించిన చట్టం ప్రకారం పరిష్కరించవలసి వుంటుంది. ట్రిబ్యునల్ ఏర్పాటు మొదలైనవి జరగవలసి వుంటుంది.

మైసూరు కొంతకాలంగా అట్టి ఏర్పాటును కోరుతున్నది. కాని, కేంద్రం ఇందుకు వైముఖ్యం చూపిస్తున్నది. చట్ట బద్ధమైన చర్యలవల్ల, వివాదంపై నిష్పాక్షికమైన తీర్పు వచ్చినప్పటికి, రాష్ట్రాల మధ్య స్పర్థలు మిగిలిపోగల ప్రమాదం వున్నదని, అందువల్ల సంప్రతింపుల ద్వారా, సర్దుబాట్ల ద్వారా పరిష్కారమే ఉత్తమమని కేంద్రం భావిస్తున్నది. ఈ దృష్టితోనే అది ఇన్నేళ్లుగా పరిష్కార కృషి చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా సంప్రతింపులే ఉత్తమ మార్గమని భావించింది. మైసూరు, మహారాష్ట్రాలు మాత్రమే మాటి మాటికి కోర్టుల ప్రసక్తి తీసుకువచ్చి బెదరిస్తున్నవి.

సంప్రతింపుల ద్వారా మరొక ప్రయత్నం చేసి చూడాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తుంటే మంచిదే. కాని, అది కుదరనప్పుడు ట్రిబ్యునల్‌కు నివేదించడమే మార్గాంతరం, ఇన్నాళ్లుగా ఈ మార్గానికి విముఖంగావున్న కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు అందుకు సుముఖతను వ్యక్తం చేసినందుకు హర్షించాలి.

నదీజలాల సంపకం గురించిన ఆంధ్రప్రదేశ్ వాదాన్ని ఇక్కడ చర్విత చర్వణంగా చెప్పవలసిన పనిలేదు. మన వాదం సబబైనదని మనమే కాక, ప్రధానితోసహా పెక్కుమంది పార్లమెంటు సభ్యులు, తదితరులు నమ్ముతున్నారు. అందువల్ల ట్రిబ్యునల్‌కు నివేదించి దానికి మనం వెనుదీయనవసరం లేదు. ఈ పని త్వరగా జరిగే అవకాశం వుంటే దాన్ని ఆహ్వానించాలి కూడా.

శ్రీ నిజలింగప్ప ఎన్నిక

కాంగ్రెసు అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ నిజలింగప్పను అభినందిస్తున్నాము.

కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఈసారి ఎన్నిక అనివార్యమని భావించిన జడాలు లేకపోలేదు. నిజానికి, కాంగ్రెసు వంటి ప్రజాస్వామిక సంస్థలో అధ్యక్ష పదవికి ఎన్నిక జరగడంలో అనౌచిత్యం ఏమీ లేకపోగా, అది సంస్థలోని చైతన్యానికి, ప్రజాస్వామిక దృక్పథానికి దర్పణమే అయివుండేది.

అయితే, ఇప్పుడు కాంగ్రెసు పరిస్థితి లోగడవలె లేదు. విభేదాలతో, విద్వేషాలతో, వైమనస్యాలతో అది నేడు దుర్బలమైపోయింది. ఈ పరిస్థితిలో అధ్యక్ష పదవికి పోటీ జరిగివుంటే, అది దానికి మంచిచేసి వుండేదో, చెడుగా పరిణమించి వుండేదో చెప్పలేము.

ఏమైనా, కాంగ్రెసు కొత్త అధ్యక్షుని మార్గం కంటకావృతమైనదే. కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసేతర మంత్రివర్గాలు అధికారంలో వున్నాయి. తరచుగా పార్టీలు మారే శాసన సభ్యులవల్ల, కాంగ్రెసేతర పక్షాలలో అనైక్యం వల్ల అవి సవ్యంగా, నడవవలసిన పద్ధతిలో నడవడం లేదు. కాంగ్రెసు అధికారంలో వున్న రాష్ట్రాలలోనైనా ఆ పార్టీ పూర్వమంత బలీయంగా లేదు ఈ పరిస్థితివల్ల దేశంలో రాజకీయ సుస్థిరతకు భంగం కలుగుతున్నది. అందువల్ల దేశంలో పెద్ద పార్టీగా, పరిపాలనానుభవం కల పార్టీగా కాంగ్రెసుపై గురుతర బాధ్యత పడుతున్నది. కాంగ్రెసులోని నైతిక విలువలు మరింత దిగజారకుండా, కాంగ్రెసువాదులలోని మనోనిబ్బరం మరింత సడలకుండా చూడడం కొత్త అధ్యక్షుని తక్షణ బాధ్యత.

శ్రీ నిజలింగప్ప ఏకగ్రీవంగా ఎన్నిక కావడాన్ని బట్టి ఆయన సంస్థలోని అన్ని వర్గాల ఆదర విశ్వాసాలకు పాత్రులని స్పష్టపడుతున్నది. మద్రాసుకు కామరాజ్‌వలె మైసూర్‌కు ఆయన పర్యాయపదంగా పరిణమించారు. పరిపాలనాదక్షుడుగా కూడా ఆయన ఖ్యాతిని గడించారు. ఇటు ప్రభుత్వ సమస్యలు, అటు కాంగ్రెసుసంస్థ సమస్యలు ఆయనకు క్షుణ్ణంగా తెలుసు. అందువల్ల, కాంగ్రెసువాదులు తనపై పెటుకున్న ఆశలకు అనుగుణంగా ఆయన కాంగ్రెసును పటిష్ఠం చేయగలిగినప్పుడే ఏకగ్రీవంగా ఆయనఎన్నికకు సార్థక్యం చేకూరగలదు.

పట్టపురాణీ, పరిచారిక

హిందీ పటపురాణీలు. మిగిలిన ప్రాంతీయ భాషలు మామూలు రాణులట. ఇంగ్లీషు పరిచారికట. లోకసభలో పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ నాథ్ పాయ్ మొన్న ఈ పోలిక తెచ్చారు.

ఆయన అభ్యుదయవాదికదా? సామ్యవాదికదా? బహుభార్యాత్వాన్ని సమర్థిస్తున్నారా? ఒకవేళ సమర్థిస్తే, ఒకరికి పటపురాణిగా ఎక్కువ స్థానం, మిగతావారికి మామూలు రాణులుగా తక్కువ స్థానం, మరొకరికి పరిచారికగా ఇంకా తక్కువ స్థానం ఇవ్వడం, తరతమాలను ఎందదం సామ్యవాదం కాగలదా?

సామ్యవాదాన్ని అటుంచి శ్రీ నాథ్ పాయ్ తీసుకువచ్చిన సామ్యం వాదాన్ని చూద్దాం. రాజ్యాంగం హిందీని అధికార భాషగా నిర్ణయించినా, పటపురాణిగా ఎంచదగిన అంశాలు దానిలో ఏమీ లేవు. మిగతా రాణులకంటె అది పొడిచేసిందేమీలేదు. మిగిలిన దేశభాషల కంటె ప్రాచీనతలో కాని, సాహిత్య సంపదలో కాని హిందీ ఎక్కువ తిన్నదేమీ లేదు.

ఇక ఇంగ్లీషును పరిచారికగా జమకట్టి, దానిపట్ల కొందరు మోజు చూపుతున్నటు శ్రీనాథ్‌పాయ్ విమర్శించారు. ఇంగ్లీషు పరిచారికే కావచ్చు కాని, దానికున్న ఆకర్షణ ఏ రాణికి లేదు. అంత ఉపయోగకరమైంది కూడా మరొకటి లేదు.

ఉన్నత విద్యాభ్యాసానికి, అధికార వ్యవహారాలకు, అంతర్జాతీయ సంబంధబాంధవ్యాలకు ఇంగ్లీషు ఉపయుక్తమైనంతగా మరొకటి కాదు. ముఖ్యంగా, పరస్పరం కీచులాడుకునే రాణుల మధ్య సయోధ్యకు, ఒక రాణి చెప్పే దాని మరొక రాణి అర్థంచేసుకొనడానికి ఈ పరిచారికే మధ్యవర్తివలె పనిచేస్తుంది. అందుకే దేశ హితాన్ని కోరేవారికి దానిపట్ల మోజు.

భుట్టో కొత్త పార్టీ అయూబ్‌కు సవాల్ కాగలదా?

విదేశాంగ మంత్రిత్వం నుంచి భుట్టోకు వుద్వాసన జరిగిననాటినుంచి అయూబ్ - భుట్టోల రాజకీయ వైరుధ్యాల వివరయుపై వివరీతమైన వుకార్లు వినవస్తుండేవి. భుట్టో తీవ్రమైన అతివాది అయిపోయినాడని, బహుశా కమ్యూనిస్టు పార్టీతో కలిసిపోతాడని వార్తలను కూడా పాకిస్తాన్ పత్రికలు ప్రస్తావించేవి.

కాని, పాకిస్తాన్‌లో కమ్యూనిస్టు పార్టీ బలం నామమాత్రం. దీనికితోడు పాకిస్తాన్‌లో కమ్యూనిస్టు పార్టీ నిషేధింపబడింది. ఏదైనా అతివాద పార్టీలకు బలం అంటూ ఉంటే అది తూర్పు పాకిస్తాన్‌లోనేగాని పశ్చిమ పాకిస్తాన్‌లో లేదు. ఈ కారణాలవల్ల కమ్యూనిస్టులు తూర్పుపాకిస్తాన్‌లో బలంగా వున్న నేషనల్ అవామీ పార్టీలో చేరారు. ఉన్న పార్టీలలో నేషనల్ అవామీ పార్టీ బాగా అతివాద పార్టీ. చైనా-రష్యాల తగాదా పెద్దదయి భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ రెండుగా చీలి పోవడంతో తూర్పు పాకిస్తాన్ కమ్యూనిస్టులలో అంతర్గత సంఘర్షణ పెద్దదయింది. ఇప్పుడు అవామీ పార్టీలో అంతర్గత పైరుధ్యానికి దారితీసింది. చైనా-పాకిస్తాన్ దగ్గరతనం వల్ల అయూబ్‌ను బలపరచి, పాకిస్తాన్‌లో అమెరికా ప్రాబల్యాన్ని భగ్నం చేస్తూ, ఇండియాపై దండయాత్రకు సంబంధించి కావాలని, భారతదేశంలో అంతర్గత విప్లవానికి అన్ని విధాల తోడ్పడాలని చైనా అనుకూల వర్గవాదం. అయితే, రష్యావర్గం గలంతులో ఎడి. అమెరికాకు వ్యతిరేకంగా అల్లర్లు ఎయడానికి సిద్ధమైనా, అయూబ్‌ను బలపరిచడానికి ఇష్టపడడం లేదు. ఈ గొడవలన్నీ తటుకోలేకనేమో, భుట్టో స్వయంగా సొంత పార్టి నెలకొల్పాడు. పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీ. దాని పేరు. ఈ పార్టీ ప్రకటించిన ప్రణాళికను పరిశీలిస్తే పేర్కొన్న విషయం స్పష్టమవుతుంది. భారతదేశంపై దండయాత్ర చేయడానికి కాశ్మీరీలను స్వాధీనం చేసుకొనాలని, ఇందుకు అవసరమైతే చైనాతో కలిసి కూడా యుద్ధం చేయాలనే ధ్యేయ విధానమున్నది.

భుట్టో పుట్టుపూర్వోత్తరాలు

అయూబ్ - భుట్టోల విధాన వైరుధ్యాలను పరిశీలిస్తే ఈ విషయాలు మరింత స్పష్టమౌతాయి. శ్రీ భుట్టో భారతదేశంలో వున్న జునాగఢ్ నవాబ్ కుమారుడు. ఆయన తల్లి హిందూ స్త్రీ. 1952 వరకు అయన చదువుకొనే వున్నాడు. అమెరికా, బిటన్‌లో వున్నత విద్య నభ్యసించి న్యాయశాస్త్రంలో ఉత్తీర్ణుడయ్యాడు. కొంతకాలం లండన్ లా కాలేజీలో లక్చరరుగా వుండేవాడు. తర్వాత కరాచీ హైకోర్టులో ప్రాక్టీస్ చేశాడు. 1958 వరకు జెనీవాలో పాకిస్తాన్ ఎంబసీలో వుండేవాడు. పాకిస్తాన్‌లో పాశన సైనిక కుట్ర తర్వాత అయూబ్ ఖాన్ అధికారానికి రావడం, భుట్టోను మంత్రివి చేయడం జరిగింది.

1963 లో విదేశాంగ మంత్రి సుహ్రవర్దీ (లోగ్రా) మరణించిన తర్వాత భుట్టో విదేశాంగ మంత్రి అయినాడు. పాకిస్తాన్‌లో ప్రసిద్ధిచెందిన రాజకీయ నాయకులు, ఒక దౌకానాదారు కట్టాను చేపట్టమన్నారట. కాశ్మీర్ పేరుతోనో ఇస్లాం పేరుతోనో ద్వేషాన్ని రెచ్చగొట్టి, ఉధృతమైన ఇండియా వ్యతిరేకిగా వుండాలి. ఇలాంటి విట్కాతో ప్రజల దృష్టిని బాధలను మరిపించి, ప్రజల అసంతృప్తిని ఇండియాపై మరిలించి మళ్ళీ పదవిలో వుండవచ్చు.

ఈ సలహాలో భుట్టో అగ్రగణ్యుడు. అవకాశవాదిగా ప్రవర్తించి పదవిలోని నీతి ద్వేషాన్ని రెచ్చగొట్ట గలిగిన అస్త్రాన్ని ఉపయోగించుకు. చాలా శక్తివంతమైన శక్తి సామర్థ్యాలు పుష్కలం. యువకుడు. ఉదారంగా ధనం ఖర్చుపెట్టగలడు. ఈ కారణాలవలన యువకులలో, విద్యార్థులలో, బుద్ధిజీవిగతి వర్గాలలో బాగా పేరుకలిగి వుండే రాజకీయ నాయకుడు. మంత్రిగా గొప్ప ప్రజాదరణ సంపాదించాడు. ఇండియాతో పాకిస్తాన్ యుద్ధం చేసిన కాలంలో ఇండియా విషయంలో రాజీ లేని పోరు కావాలని రక్తిమైన ధోరణిని చేపట్టాడు కాపు మరింత ప్రసిద్ధిచెందినట్లు పాకిస్తాన్ ఎత్తికలు ప్రారాయి కూడా.

భారతదేశంతో పేచీ పెడుతూ చైనాకు దూరంగా ఉండడంలో అర్థంలేదని, చైనాతో సంధిని కుదర్చింది భుట్టో కావున అతివాద ప్రభావంలో వుండే వర్గాలు భుట్టో అనుచరులుగా మారాయి. చైనాతో సంబంధాలు, అమెరికాతో పేచీ మొదలగు విషయాలకు భుట్టో ఆధ్యుడుగా పలవిపవ్వినా చైనాతో సమ్మిళితమవాలని వాదం భుట్టో చేశాడని, భుట్టోను మంత్రి పదవినుంచి తొలగించడానికి ఇదొక కారణమని పాకిస్తాన్ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. వీరిరువురి మధ్య పైరుధ్యం ఏర్పడినా తాష్కెంటులకు లాగడానికి కారణం. తాష్కెంటి ఒప్పందం భారత, పాకిస్తాన్ సంబంధాలనేవి విషయజ్ఞులు భావిస్తున్నారు.

తాష్కెంటి ఒప్పందం ఆనర్థదాయకమైనదని, కాశ్మీర్ విషయంలో కచ్చితమైన వైఖరి లేకపోవడం పాకిస్తాన్ చేసిన త్యాగాన్ని విరుద్ధయోగం చెయ్యడమేనని భుట్టో నిమ్మకం నైతిక నాయకుడుగా అయూబ్. నియారికోణ, లాహోర్ మొదలైన వదిరించుకోవడం అవసరమనుకొంటే కాశ్మీర్ సమస్యపై ఇండియాను లొంగదీయకుండా ఒప్పందం చేసుకోవడం దేశగౌరవాన్ని అమ్మివేయడంగా భుట్టో చిత్రించాడు. అందువల్ల భుట్టోను అకాలంగా చంపిన పాకిస్తానీలు వీరుడుగా భావించడంలో ఆశ్చర్యంలేదు. 1966 లో తాష్కెంటి ఒప్పందం కాగానే ఎదిని నుంచి పైదొలగి కొంతకాలం మౌనంగా వుండిపోయిన భుట్టో—పాకిస్తాన్ ప్రతి పక్షనాయకులతో రహస్య మంతనాలు చురుకుగా ప్రారంభించాడు. అయూబ్‌ఖాన్ పరిపాలన నిరంకుశ, విదుంత్యత్వమే గాక, తీవ్రమైన అభివృద్ధి నిరోధకమైనదని భుట్టో విమర్శకు పూనుకున్నాడు.

తమాషా ఏమిటంటే, భుట్టో అతివాదులతో కాకుండా కడుడుగట్టిన మితవాదులకు కూడా నాయకుడయ్యే పరిస్థితి నిర్మితమవుతుంది. తీవ్రమైన భారతదేశ ద్వేషం, రాజీలేని దండయాత్ర మతోన్మాదులను, పంకుచిత జాతీయవాదులను సంతృప్తిపరుస్తుంది. నిరంకుశత్వాన్ని, నియంతృత్వాన్ని ధర్మానుమోదంగా ఖండించడం, నిస్పృహ, నిరాశతో కమిలిపోతున్న ప్రతిపక్షీయులను సంతృప్తి పరుస్తుంది. చైనాను బలపరుస్తూ, చైనా ఒత్తిడి పాకిస్తాన్‌పై క్లిష్ట సమయంలో తొడ్పడగలిగిన విప్లవోపేతమైన మిత్రుడని చెప్పడం ద్వారా చైనాను కూడా గెలుచుకోగలడు. అతివాద శక్తులు సంతృప్తి పడతాయి. ఆ పక్షంగా అన్ని రకాల ప్రజలను ఆకర్షించి ప్రతిపక్షాలను ఏకం చేసే సాధనంగా భుట్టో. అయన పార్టీ అయిన పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ పనికిరావచ్చు. ●

అయూబ్ దౌర్బల్యం

పూర్వు పాకిస్తాన్‌లో అయూబ్‌ఖాన్ ఇప్పటికే బలహీనంగా ఉన్నాడు. గత ఎన్నికలలో తూర్పు పాకిస్తాన్‌లో 52 వంతులు మాత్రమే అయనకు దక్కాయి. కాని, పశ్చిమ పాకిస్తాన్‌లో 75 వంతులు వచ్చాయి. భుట్టో గత ఎన్నికలలో అయూబ్‌ను బలపరచాడు. అయూబ్‌కు ఎక్కడియితో బలం ఉందనుకుంటున్నాడో భుట్టో అక్కడే బలంగా వున్నాడు. అందువల్ల భుట్టో తన బలాన్ని తూర్పు పాకిస్తాన్‌లో అయూబ్ పై వున్న వ్యతిరేకతతో కలుపగలిగితే అయూబ్‌ఖాన్ ఇబ్బందులో పడక తప్పదని పాకిస్తాన్ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఎవరినైతే తాను రాజకీయరంగంలో పెంచి, ప్రధానమైన విదేశాంగ శాఖను చేతులలో పెట్టి పైకి తెచ్చాడో, తుదకు అతడు తనకు సవాలు అవుతాడని అయూబ్ ఊహించి వుండడు. భుట్టో రాజకీయరంగంలో చాలా చురుకైన, చక్కని చెయ్యిగా ఎలా పేరుకొందాడో. అయూబ్‌ఖాన్ వ్యవహారాలు పైకి కనుపించినంత తతిమంతు, క్యూరుడు అనేది విస్మరించరాదు. దీనికితోడు పాకిస్తాన్‌లో కుదించబడిన పంకుచిత రాజ్యాంగ వ్యవస్థ వుంది. ఈ పరిస్థితిలో భుట్టో పని చెయ్యవలసిన పద్ధతి పరిణామాలు చెప్పడం కష్టం. లేక అయూబ్ పై వ్యతిరేకత, భుట్టోపై అభిమానం పై వ్యక్తంలో కూడా ప్రభావం తీసుకురాగలిగితే పరిస్థితి ఇంకొకరకంగా తయారుకావచ్చు. ఏమైనా అయూబ్‌ఖాన్‌కు అంత్యంలో భుట్టో ప్రయోదకరమైన సవాలు కాగలడు.

—జి. సి. కొండయ్య

వార్తలలోనివ్యక్తి

"తొమ్మిది పదులు" పూర్తిచేసిన

శ్రీ రాజగోపాలాచారి

నేటితో 80 వ సంవత్సరంలో అడుగిడిన శ్రీ రాజగోపాలాచారి కాంగ్రెసు రాజకీయాలలో మొదటి మంచి "ప్రేక్షకుడు" అంటేవారవి చెప్పవచ్చు.

"మేధావి" లో అయనకు దీటయిన రాజకీయవేత్త కాంగ్రెసువారిలో అత్యరుదా. ఇప్పుడూ కనిపించకపోయినా, అయిన ప్రత్యేక విశేషాలు ఏర్పాటుకాక కార్యకలాపాలలో కంటె ఏర్పాటయిన కార్యక్రమాలలో హెచ్చుగా పరిశీలించబడ్డాయని అయన పేర్కొనుట అన్నప్పటికీ, అయన దూరాలోచన. భవిష్యత్తుకి తొంగిచూడగల శక్తి ఎవరైనా కావలసిన్నదే. దూరాలోచన దూరాలోచన అని కొందరు అడిపోసుకున్నా, దేశవిభజన, సంతాన్ రాష్ట్రనిర్మాణం మొదలైన వాటి విషయంలో అయన తొన్నాళ్లకే పరిణమించి, అయిన దూరదృష్టికి అని తార్కాణాలుగా నిలిచిపోయాయి.

కొంతలో సంవత్సరాలు వచ్చినా, రాజకీయంగా అయన ఎప్పుడూ నిద్రపోరనే చెప్పవచ్చు. ప్రతి సమస్యపై అయన తన అభిప్రాయాన్ని వెలిబుచ్చవలసిందే. అయన ఏ అభిప్రాయాన్ని వెలిబుచ్చినా, అది తాత్కాలికం కాదు. ఆ అభిప్రాయానికి అనుగుణంగా అయన పనిచేస్తూ అయన ఉద్యమాన్ని లేవదీస్తాడు. విధిగా టీకాలకు వ్యతిరేకంగా అయన అందోళన చేశాడు. అణ్వస్త్రాలకు ప్రతికూలంగా అయన మహోద్యమాన్ని ప్రారంభించి చివరికి అమెరికా ప్రెసిడెంటి వద్దకు ఆ సమస్యపై రాయబారాన్ని నడిపారు. అలాగే పాకిస్తాన్ నిర్మాణం అనివార్యమని, కాంగ్రెసు ముస్లీ లీగుతో రాజీపడాలని వాదించి, ఆ సమస్యపై కాంగ్రెసుతో 1942 లో తెగతెంపులు కూడా చేసుకున్నారు.

అయినా, తిరిగి స్వాతంత్ర్యం వచ్చేసరికి ఉత్కృష్టపరిస్థితులు అయనవే నడంగాయి. [illegible] రాజకీయ రాజకీయ ప్రభుత్వంలో [illegible] ఇండియా గవర్నర్ జనరల్, కేంద్ర హోంమంత్రి మరియు రెండవసారి మద్రాసు ముఖ్యమంత్రి పదవి - అన్నింటిని మించి అయన ఏకైక భారతీయ గవర్నర్-జనరల్ ఇండియాకు ఆఖరి గవర్నర్-జనరల్.

రాజాజీ పర్యాగమోడి, పర్యాకుడు, ఒకరి మెప్పుమెప్పుల కొసమని అయన తన అభిప్రాయాన్ని దాచుకొడు. తనకు తోచిన అభిప్రాయాన్ని అయన ఎన్నడూ దాచుకోలేదు ఎందరికో కోపం వచ్చినా, కూడ బద్దిలు కొట్టినటు తాన్ని ప్రకటించడం అయన ప్రత్యేకత. అందువల్లనే అయిన అనేక మందికి పరోక్షి ఎప్పుడూ ఏదో ఉద్యమాన్నో, ఎవరో నాయకుడినో మర్చిందడిపే ఎవిగా పెట్టుకున్నందువల్ల అయిన తాలామంది విమర్శకు గురి అయ్యారు. అందువల్ల అయిన స్వతంత్రపార్టీ స్థాపనవరకు ప్రజాదరణకుడు కాలేకపోయారు. స్వతంత్ర పార్టీ స్థాపన సంతరం అయిన లక్షలాది అభిమానులు "పారిపోయి, పరిపోయి, ఇటు, నెయ్యాయి" అయ్యారంటే అది అయిన ఆర్థశతాబ్దపు రాజకీయ రంగంలో విచిత్రమైన పరిణామమే. అదివరకు అయన కొద్ది మంది మధ్యవర్గ అభిమాన పాత్రుడే కాని, అశేష ప్రజల ఆరాధ్యదైవం కాదు. స్వతంత్ర పార్టీ స్థాపనతో ఆ లోటు కూడా తీరింది.

తిజ్జకవిత్వంలో రాజాజీ పెట్టింది పేరు. పిట్టకతలు. చరిత్రలు. హాస్యోక్తులు. వ్యంగ్యోక్తులతో అయన కాంగ్రెసు ప్రతిపక్షాలు చేస్తున్న లోటుపాట్లను ఎత్తి చూపుతుంటే, యువతలు ఆకర్షితులయ్యారు ఆశ్చర్యం లేదు.

అయిన వ్యక్తంత్ర పార్టీని స్థాపించడం సంతరం విచిత్రమైనదే. రంగాజీ వైతు రాజకీయాలంటే రాజాజీకి ఒకప్పుడు కొత్తగా ఎదే కావు. మసానీ భోషరిలమంటేఅయినకు అసలు గిట్టదు. ఒకప్పుడు మసానీని అయన ఎరెస్టు చేయించాడాని కూడా. అలాంటి రంగాజీ, మసానీలతో రాజాజీ కలిసి స్వతంత్ర పార్టీని స్థాపించడం విజంగా ఆశ్చర్యకరమేనని రాజకీయ పరిశీలకులు అంటారు.

ఎవరెన్ని విమర్శలు చేసినా, రాజాజీ విప్పాకీకుడైన - అదర్శప్రాయుడైన - పరిపాలనాదక్షుడు. జీవితంలో అతికొద్దిగా విద్యార్థి ఆత్మకథమైన కార్యక్రమాలలో పరిపాలించారని ఎవరు వున్నా, అయిన ఒకప్పుడు విద్యాదాత్మక కార్యక్రమాలు నడుపుతం లేకపోలేదు. వాటిలో మొదటిది—స్వతంత్ర పాఠశాలలు అంటే లక్షలాది ఆ పార్టీ కార్యకర్తలకు "పారిపో, పరిపోకు, ఇటు, నెయ్యకు" అయ్యారంటే అది అయిన అర్థశతాబ్దపు రాజకీయ రంగంలో విచిత్రమైన పరిణామమే. అదివరకు అయన కొద్ది మంది మధ్యవర్గ అభిమాన పాత్రుడే కాని, అశేష ప్రజల ఆరాధ్యదైవం కాదు. స్వతంత్ర పార్టీ స్థాపనతో ఆ లోటు కూడా తీరింది.

తొంభై సంవత్సరాల వయస్సులోకూడా అయన కాంగ్రెసు ప్రతిపక్షాలు చేస్తున్న లోటుపాట్లను ఎత్తి చూపుతుంటే, యువతలు ఆకర్షితులయ్యారు ఆశ్చర్యం లేదు.

అయిన వ్యక్తంత్ర పార్టీని స్థాపించడం సంతరం విచిత్రమైనదే. రంగాజీ వైతు రాజకీయాలంటే రాజాజీకి ఒకప్పుడు కొత్తగా ఎదే కావు. మసానీ భోషరిలమంటేఅయినకు అసలు గిట్టదు. ఒకప్పుడు మసానీని అయన అరెస్టు చేయించాడాని కూడా. అలాంటి రంగాజీ, మసానీలతో రాజాజీ కలిసి స్వతంత్ర పార్టీని స్థాపించడం విజంగా ఆశ్చర్యకరమేనని రాజకీయ పరిశీలకులు అంటారు.

ఎవరెన్ని విమర్శలు చేసినా, రాజాజీ విప్పాకీకుడైన - అదర్శప్రాయుడైన - పరిపాలనాదక్షుడు. జీవితంలో అతికొద్దిగా విద్యార్థి ఆత్మకథమైన కార్యక్రమాలలో పరిపాలించారని ఎవరు వున్నా, అయిన ఒకప్పుడు విద్యాదాత్మక కార్యక్రమాలు నడుపుతం లేకపోలేదు. వాటిలో మొదటిది—స్వతంత్ర పాఠశాలలు అంటే లక్షలాది ఆ పార్టీ కార్యకర్తలకు "పారిపో, పరిపోకు, ఇటు, నెయ్యకు" అయ్యారంటే అది అయిన అర్థశతాబ్దపు రాజకీయ రంగంలో విచిత్రమైన పరిణామమే. అదివరకు అయన కొద్ది మంది మధ్యవర్గ అభిమాన పాత్రుడే కాని, అశేష ప్రజల ఆరాధ్యదైవం కాదు. స్వతంత్ర పార్టీ స్థాపనతో ఆ లోటు కూడా తీరింది.

తొంభై సంవత్సరాల వయస్సులోకూడా అయన కాంగ్రెసు ప్రతిపక్షాలు చేస్తున్న లోటుపాట్లను ఎత్తి చూపుతుంటే, యువతలు ఆకర్షితులయ్యారు ఆశ్చర్యం లేదు.

డాక్టర్ కె. ఎల్. రావు నాగార్జునసాగర్ ఆగమనం

నల్గొండ, డిసెంబర్ 8— కేంద్ర సమాచార మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు ఇక్కడకు వచ్చారు. ఆయన నల్గొండ స్థానిక శాసనసభ్యులు శ్రీరాములు, పబ్లిక్ హెల్త్ అండ్ ఇంజనీరింగ్ అధికారులు శ్రీ వై. రామారావు, ప్రాజెక్టు అధికారులు స్వాగతం చెప్పారు.

నాగార్జునసాగర్ కాల్వలకు నీరు విడుదల చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. ఈ పనులకు తూనీరు దాదాపు మూర్తిలో కూడా విడుదల జరుగుతుందని ఆశిస్తున్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు డాక్టర్ రావుకు ఒక మెమొరాండం సమర్పించారు. మంత్రి కాకికి సమాధానంగా నీళ్ళు వచ్చే పనుల పేరిట పనులు జరుగుతున్నట్టు కూడా ఆయన అన్నారు.

ఆ తర్వాత డాక్టర్ రావు ఉద్యోగుల సమావేశంలో పాల్గొన్నారు. అనంతర నిర్మాణం 640 అడుగుల ఎత్తువరకు పూర్తి అయినదని, మిగతా నిర్మాణం అతి గిన తర్వాత స్థంభాలు నిర్మించి 44 అడుగుల ఎత్తుగల రెండు గేట్లు నిర్మించబడినవి వుండుటని ఉద్యోగులు అయనతో చెప్పారు.

కృష్ణా డెల్టాకు నీరు మే 15 వ తేదీ వరకు అందజేయగలమని ప్రాజెక్టు అధికారి అసిస్టెంట్ శ్రీ జి. ఎం. నరసింహారావు తెలియజేశారు.

పాట్నా, డిసెంబర్ 8— బీహార్‌లో అధికార పక్షమైన కాంగ్రెసుకు మెజారిటీ వుందని ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా నిన్న ప్రకటించారు.

ఇప్పటికి అయిన మేధా సౌకర్యం, మానసిక కాఠిన్యం సన్నగిల్లలేదంటే, అయనలోని అందోళనకు సడలలేదంటే కాను అత్రమమని నమ్మినదాన్ని ఎదుర్కొనే భావోద్రేకం సమసిపోలేదంటే, అది అయిన వ్యక్తిత్వానికి, అయిన సంకల్పబుద్ధికి, భారత రాజకీయ రంగంలో అయిన సేవలకు, చిత్తశుద్ధికే కాకాణం. —టి

అధికార భాషల సవరణ బిల్లుపై అపోహలు

నిరాధారాలని డాక్టర్ సేన్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 8— తోరణ భాషగా ప్రాంతీయ భాషను ప్రభుత్వం సవరిస్తే దాని "మంచి చెడ్డలపై" ఆధారపడి వుంటుందని ఇది వాస్తవం హిందీని దుర్దశకు చేసే ప్రయత్నం కాదని విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్ లోకసభకు విన్నవించారు.

విద్యాసంఘం నివేదికపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ డాక్టర్ సేన్ ప్రజలపై హిందీని రుద్దుతున్నారన్న "కొందరుమంతులు" వెలిబుచ్చే భయం, అధికారభాషల చట్టం సవరణను పర్ అమోదించినప్పుడు తొలగిపోగలదని అన్నారు.

యూనివర్సిటీ స్థాయిలో తోరణభాషలుగా ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టడంలో ఈ సవరణ తోడ్పడగలదని అయన చెప్పారు.

మితవాద కమ్యూనిస్టుపార్టీ భావన

న్యూఢిల్లీ, డిసెంబర్ 8— అధికార భాషల బిల్లు హిందీయేతర ప్రజలకు నెహ్రూ ఇచ్చిన హామీని చట్టబద్ధంచేస్తూ, హిందీ అభివృద్ధికిగల అవకాశాలను ఇస్తున్నదని మితవాద కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సమితి అభిప్రాయపడుతున్నది.

అధికార భాషల సవరణ బిల్లుపై మితవాద కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సమితి తనవైఖరిని స్పష్టంచేస్తూ ఎనిమిది అంశాలతో కూడుకున్న ఒక ప్రకటనను చేసింది. హిందీ అధికార సంధాన భాషగా ఉండితగినదని అన్ని రాష్ట్రాల శాసన పభలు సంధాన భాషగా హిందీని నిర్ణయించేవరకు ఇంగ్లీషు అనుసం

సైన్యానికి సాధన సామగ్రి చేరవేత

ఎ.ఎస్.సి. దళం కృషికి రాష్ట్రపతి ప్రశంస

బెంగళూరు, డిసెంబర్ 8—

ఆర్మీ సర్వీస్ కోర్ (ఎ. ఎస్. సి.) గతంలో ప్రదర్శించిన శౌర్యగవిరితి, అద్భుత సాహసకృత్యాలతో సాధించిన విజయాలను రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ ప్రశంసించారు.

రాష్ట్రపతి నేడు ఇక్కడ ఎ. ఎస్. సి. కి కొత్త పతాకాన్ని అందజేస్తూ, గత సంప్రదాయాలను నిలబెట్టడమే గాక, దేశ భద్రతను, గౌరవాన్ని పెంపొందించడంలో ఈ పతాకం వారికి ఉత్తేజాన్ని కలిగించగల నని ఆశాభావం వెలిబుచ్చారు.

ఎ ఎస్. సి. కార్యకలాపాలు వరిధి మిక్కిలి విస్తారమైనది. యుద్ధంలో వివిధ యోగదేవ సర్వశస్త్రధారిద్వారానే అందుతాయని ఆయన అన్నారు. మంచుతో నిండి వున్న ప్రాంతాలలో వున్న దళాలకు ఆహార పదార్థాలను అందజేయడం వీరి కార్యక్రమాలలో ఒకటి.

శత్రువులు జరిపించే అగ్నివర్షాన్ని లెక్కచేయకుండా, ప్రకృతిసిద్ధమైన విపత్కర పరిస్థితులకు జంకకుండా వీరు అవిశ్రాంత తమ సాధన – సామగ్రిని అందజేసే విధిని నిర్వహిస్తూ వుంటారని ముందుగా సిద్ధంచేసుకొని వచ్చిన ప్రసంగ పాఠంలో రాష్ట్రపతి వివరించారు.

1760 లో ఈ దళాన్ని ప్రారంభించినది మొదలుగా గత రెండు వందల సంవత్సరాలుగా ఎ. ఎస్. సి. అద్వితీయమైన కృషిని ప్రదర్శించినదని ఆయన పేర్కొన్నారు.

ఎ. ఎస్. సి కి పతాక ప్రదాన ఉత్సవం విశేషాలను పేర్కొంటే కమిషన్ వచ్చిన పత్రికా ప్రతినిధులు ఫొటోగ్రాఫర్లతో సహా రాష్ట్రపతి పక్కన రావడానికి ముందే వాకోట చేరారు.

పత్రికా ప్రతినిధులందరకు సీట్లు ఏర్పాటు చేయలేదు. పైగా ఏలో ఒకచోట ఊర్కొన్న కొందరిని ఒకచోట నుంచి మరొక చోటికి, అక్కడినుంచి మరల వేరొకచోటి, నెట్టడం జరిగిందట.

కొందరిని ఉదయం మంచులో తడిసిన కుర్చీలలో కూర్చొనవలసిందిగా కోరారు.

ముందు వరసలోని కువన్ బోపాలో కొందరు ఎలేకరులు కూర్చుని వుండడం చూసిన ఒక సీనియర్ సైనికోద్యోగి "ఎ ప్రెస్ లీగొంతో బలవా" (ఈ విలేకరులను వెళ్ళగొట్టండి) అని అన్నారట. ఈ మాట వినడంతో పత్రికా ప్రతినిధుల బృందం మొత్తం ఆ ప్రాంతం నుంచి వాకౌట్ చేశారు.

ప్రెస్ ఇన్ఫర్మేషన్ ఆఫీసునుంచి ఎ. ఎస్. సి. వరకు వాహనాలలో తీసుకొని రాబడిన విలేకరులు తమ తమ కార్యాలయాలకు రెండు మైళ్ళ దూరం కాలినడకను వెళ్ళారు.

రాష్ట్రపతి వచ్చేవరకైనా ఒక్క విలేకరి కూడా లేదు.

దేవెరి-పరిచారిక

మ్యూరిస్, డిసెంబర్ 7—హిందీ పత్రిక దేవెరి అని, ఇతర భారతీయ భాషలు సహదేవేరులని, భారతీయ భాషలకు ఇంగ్లీషు పరదారికవంటిదని నేడు లోకసభలో భాషా బిల్లును సంబంధించి అనుసరించవలసిన పద్ధతిపై జరిగిన వాగ్వివాదం సమయంలో ఎ. ఎస్. సి. అధ్యక్షుడు శ్రీనాథ్ పాయ్ అన్నారు.

"హిందీకి మన జీవితంలో ఒక స్థానంవుంది. అది దత్తపుత్రుడ్ద కట్టుకుండింది కాదు. భారతీయుల ప్రేమానురాగాలు దానికి ఒక స్థానాన్ని కల్పించాయి." అని ఆయన అన్నారు.

దూరదృష్టిగలవారు కొందరు దేవరికి కడుపు పరిదారికపట్ల ఎక్కువ అనురాగం చూపుతున్నారని ఆయన అన్నారు.

తెలంగాణాలో విద్యార్థుల సమ్మె

పెక్కు ప్రాంతాలలో విరమణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 8—ట్యూషన్ ఫీజు హెచ్చింపుకు నిరసనగా తెలంగాణాలో ప్రాంతంతైన విద్యార్థుల ఆందోళన సమసిపోతున్నట్టు వేళ్ళకొద్దీ అందినవార్తలల్లా తెలియస్తున్నవి.

నగరంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలలు మాత్రం విద్యార్థులు తరగతులకు హాజరు కానందువల్ల ఎలేచేయడం, మొహిదీపట్నం, మోషామహల్ ప్రాంతాలలో చెదురు మదురుగా తంపులనేలు జరిగినవి.

అదిలాబాద్ జిల్లా నిర్మల్‌లో సమ్మె విరమించగా, ఆసిఫాబాద్ పట్టణంలో మాత్రం ఇప్పటికీ కొనసాగుతున్నది. నిజామాబాద్ జిల్లాలో కొంతయితగా సమ్మె కొనసాగుతున్నది. నల్గొండలో పాఠశాలలను మూసివేశారు.

వరంగల్లులో విద్యార్థులు నిన్న తరగతులకు హాజరుకాగా, ముఖ్యంగా మరి కొన్ని ప్రాంతాలలో సమ్మె కొనసాగుతున్నది.

వరంగల్లులో నిన్న జరిగిన విద్యార్థుల సమావేశంలో సమ్మె విరమించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ప్రసంగించిన రాష్ట్రమంత్రులు డాక్టర్ టి. ఎస్. మూర్తి, జి. మల్లారెడ్డి గారలు ఈ విషయాన్ని ప్రతినిధులకు, ప్రాంతీయ సంఘాలకు వివరించేందుకు విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

విదేశాలకు అయుధాల సప్లయి

అమెరికా సెనెట్ చే బిల్లు అమోదం

వాషింగ్టన్, డిసెంబరు 8 — అభివృద్ధి చెందుతున్న దేశాలకు అధునాతన ఆయుధాలను సప్లయి చేయడానికి దోహదంచేసే విశేష సహాయం బిల్లును అమెరికా సెనెట్ నిన్న ఆమోదించింది.

ఈ బిల్లు ద్వారా అమెరికా ప్రెసిడెంట్ 2.7800 లక్షల డాలర్ల విలువగల యుధాలను విదేశాలకు సప్లయి చేయవచ్చు.

విదేశ సేధుల అక్రమ వినియోగం

(1 వ పేజీ తరువాయి)

వి. ఐ. ఎ. నుంచి డబ్బు తీసుకుంటున్నట్టు ఒప్పుకొన్న ఒక సాంస్కృతిక సంస్థలో శ్రీ అశోక్ మెహతాకు సభ్యత్వం కలదని శ్రీ భూపేష్ అన్నారు.

ఆ సంస్థ సంవత్సరాలనాడు చేయవలసిందిగా శ్రీ మెహతాకు హోంమంత్రి సలహా నివ్వగలరా? అని శ్రీ గుప్తా ప్రశ్నించారు.

అందరి గౌరవానికి పాత్రుడైన పండిత్ కుంజ్రూ వంటి వ్యక్తి పేరును ఈ వ్యవహారంలోకి లాగడంవల్ల, ఈ దేశానికి సద్దేశ పడదడలేదని ప్రసంగ ప్రజలు అభిప్రాయ పడవచ్చునని శ్రీ దాసన్ అన్నారు.

శ్రీ అశోక్ మెహతాపై శ్రీ గుప్తా చేసిన ఆరోపణలను గురించి ప్రస్తావిస్తూ ఆ సాంస్కృతిక సంస్థతో శ్రీ మెహతాకు సంబంధం కలదన్న విషయం అసత్యమని తెలియదని అయన అన్నారు. ఆ సంస్థ అమెరికా గూఢచారి సంస్థ నుంచి సహాయం స్వీకరిస్తున్నట్టు అనుమతి తెలిసిన పక్షంలో ఆయన దానితో సంబంధాలు తెగతెంపులు చేసుకొనగలరని శ్రీ దాసన్ చెప్పారు.

కేరళలో ఆత్మస్థైర్యం కార్మిక సమస్యలు ఎదిరించడానికి త్రైపాక్షిక సమావేశం డిసెంబరు 15వ తేదీన ప్రారంభం కానున్నట్టు రుపేంద్రం వార్త.

అధికార భాషల సవరణ బిల్లు

లోకసభలో శ్రీమతి కృపలానీ ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెంబర్ 8—అధికార భాషల సవరణ బిల్లుపై నేడు లోకసభలో శ్రీమతి సుచేత కృపలాని విన్నటి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ హిందీని దేశంలో వ్యాపింప చేయడానికి హిందీ అభిమానులు బలవంతపు పద్ధతులకు దిగరాదని కోరారు.

ప్రజలు ఉపయోగించే సామాన్య పదజాలంతో హిందీని సమగ్ర భాషగా పరిష్కరం చేయాలని అమె కోరారు. అన్ని ప్రాంతీయ భాషల నుంచి హిందీలోకి పదాలను స్వీకరించి ప్రజల భాషగా దానిని రూపొందించాలని అమె అన్నారు.

ఈ బిల్లు ఇంగ్లీషు స్థానంలో హిందీని సంధానభాషగా చేయడానికై ఎట్టి కాలపరిమితినీ చేయడంలేదని, కాలనిర్ణయాన్ని చేస్తే దక్షిణాది మిత్రులు ఇష్టపడరని శ్రీమతి కృపలానీ అన్నారు.

కాలనిర్ణయాన్ని చేయకపోవడం హిందీయేతర ప్రాంతాలవారు హిందీలో ప్రావీణ్యాన్ని సంపాదించడానికే అయిన వసీలో తమకు అభ్యంతరం లేదని, ఒక వేళ ఇంగ్లీషును శాశ్వతంగా కొనసాగించడానికే అయిన పక్షంలో తాము వ్యతిరేకిస్తామని శ్రీమతి కృపలానీ పేర్కొన్నారు.

హిందీని ప్రచారం చేయడానికై ప్రతి పంతిత్రరాష్ట్రానికి ప్రభుత్వం లక్షలను పర్యయించాలని, పాటించుతున్న అభివృద్ధి విధానం వేగవంతం చేసుకోవాలని శ్రీమతి కృపలానీ కోరారు.

హిందీయేతర ప్రాంతాలవారు సమ్మతించేవరకు సంధాన భాషగా హిందీని ప్రవేశపెట్టడం ఆపగానే నిబంధనను శ్రీమతి కృపలానీ వ్యతిరేకించారు. హిందీయేతర ప్రజలు హిందీని విధింపడాన్ని వ్యతిరేకించుతున్నారే, హిందీ మాట్లాడేవారు ఇంగ్లీషు కొనసాగింపును వ్యతిరేకిస్తున్నారని ప్రభుత్వం ఈ అంశాన్ని గమనించాలని అమె కోరారు.

శ్రీ బలదేవ్ సింగ్

పంజాబ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నిక.

చండీగఢ్, డిసెంబర్ 8 — పంజాబ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా శ్రీ బలదేవ్ సింగ్ (కాంగ్రెస్) ఏకగ్రీవంగా ఎన్నికయినారు. ఇంతవరకు డిప్యూటీ స్పీకరుగా ఉన్న డాక్టర్ జగజీత్ సింగ్ ఆ పదవికి రాజీనామా ఇచ్చి గత మంత్రివర్గంలో చేరారు. శ్రీ బలదేవ్ సింగ్ పేరును జ్ఞాన్ సింగ్ రారేవాలా ప్రతిపాదించారు. శాసనసభ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శ్రీ మోహన్‌లాల్ అయనను బలపరచారు. ప్రతిపక్ష నాయకుడు శ్రీ గుర్నామ్‌సింగ్‌కూడా శ్రీ బలదేవ్‌సింగ్ అభ్యర్థిత్వాన్ని బలపరిచారు. పోటీకి అవసరం లేకపోయింది.

అబ్బుల్లాకు స్వేచ్ఛ

(1 వ పేజీ తరువాయి)

దని శ్రీ దాసన్ డాక్టర్ జడ్. ఎ. అహ్మద్ చేసిన ప్రశ్నకు సమాధానమిచ్చారు.

షేక్ అబ్దుల్లా పట్ల ప్రభుత్వానికి రాజకీయ విద్వేషం వున్నదని, నిర్దిష్టమైన కారణాలు లేకుండా గత ఏడాదిగా సంవత్సరాలనుంచి ఆయనను నిర్బంధించి వుంచారని, హత్యా నేరం చేసిన వ్యక్తినైనా గరిష్ట ప్రమాణంలో ఏడాది గా సంవత్సరాలు జైలులో వుంచుతారని శ్రీ భూపేష్ గుప్తా ఆరోపించారు. షేక్ అబ్దుల్లా పుస్తకాలు కొంటూ అన్ని పార్టీలకు చెందిన 250 మంది పార్లమెంటు సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారని, దాన్ని గల ఈసమస్యలకు దేశభద్రతకు సంబంధించినదా? అని శ్రీ గుప్తా ప్రశ్నించారు.

షేక్ అబ్దుల్లాపై ప్రభుత్వానికి ఎట్టి విద్వేషం లేదని, ఆయనను పూర్తి బౌద్ధ్యంతో చూస్తున్నామని శ్రీ దాసన్ సమాధానమిచ్చారు.

షేక్ అబ్దుల్లాపై విధించిన నిర్బంధాలు సడలించే విషయమై ప్రభుత్వం నిర్ణయాన్ని తీసుకొన్నప్పుడు ఎం. పి. ల అభ్యర్థనను దృష్టిలో తీసుకొనడం జరిగిందని శ్రీ దాసన్ సూచించారు.

షేక్ అబ్దుల్లా నిర్బంధంలో వుండడం వల్ల కాశ్మీరు రాజకీయ జీవితంలో పెద్దశూన్యత ఏర్పడిందని శ్రీ ఎ. ఎం. తాహిర్ అన్నారు. భారత మతాతీత విధానాన్ని షేక్ అబ్దుల్లా బలపరుస్తున్నారని, పాకిస్తాన్ సిద్ధాంతాన్ని వ్యతిరేకిస్తున్నారని అయన అన్నారు.

షేక్ అబ్దుల్లాను ఎందుకు నిర్బంధాలలో ఉంచారని శ్రీ కాళీదాస్ ప్రశ్నించారు.

షేక్ అబ్దుల్లాపై ఎన్ని కేసులను న్యాయస్థానాలు కొట్టివేశాయి. ఎన్ని కేసులను ప్రభుత్వం ఉపసంహరించినదని శ్రీ ఎన్. ఎస్. ఖండారి ప్రశ్నించారు.

మీర్జా అఫ్జల్ బేగ్‌పై నిర్బంధాల రద్దు

శ్రీనగర్, డిసెంబరు 8— ప్లెబిసైట్ ఫ్రంట్ సంస్థాపకుడు, అధ్యక్షుడు అయిన మీర్జా అఫ్జల్ బేగ్ రాకపోకలపై నిర్బంధాలన్నింటిని నేడు తొలగించారు.

ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్టు అధికార వర్గాలవారు చెప్పారు.

ఇప్పటివరకు మీర్జా అఫ్జల్ బేగ్ అనంత్‌నాగ్ పట్టణం హద్దులు దాటరాదని నిర్బంధాలు వున్నవి. ఇప్పుడు వాటిని రద్దుచేసి, రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్ళడానికి ప్రభుత్వం అనుమతినిచ్చింది.



ఢిల్లీలో భారతీయ, లావోస్ ప్రతినిధి వర్గాల మధ్య చర్చలు జరిగాయి. భారతీయ ప్రతినిధి వర్గానికి ప్రధాని ఇందిర. లావోస్ ప్రతినిధి వర్గానికి వారి రాజు సవంగ్ వత్తన నాయకత్వం వహించారు

పరిశ్రమల స్థాపనకు విదేశాలతో రాష్ట్రాల చర్చలు

లోకసభలో ఉప ప్రధాని శ్రీ దేశాయ్ సమర్థన

న్యూఢిల్లీ, డిసెంబర్ 7—

తమ రాష్ట్రాలలో పరిశ్రమలను నెలకొల్పుకొనడంపై కేంద్ర ప్రభుత్వం అనుమతికి లోబడి ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులుకాని, మంత్రులుకాని విదేశాలతో సంప్రతింపులు జరపడంలో తప్పులేదని ఉప ప్రధాని శ్రీ మురార్జీదేశాయి నేడు లోకసభలో చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం అనుమతితో ప్రయివేట్ పారిశ్రమ, విదేశాలలో ప్రయివేట్ సంస్థలతో చర్చలు జరుపుకుంటగా, రాష్ట్ర ప్రభుత్వాలు, విదేశ సంస్థలతో ఎందుకు చర్చలు జరపరాదో తనకు బోధపడడంలేదని అయిన అన్నారు.

రాష్ట్రప్రభుత్వాలు, విదేశ ప్రభుత్వాలతో సంప్రతింపులు జరపడం, భారత రాజ్యాంగ ఫెడరల్ వ్యవస్థకు అనుగుణమేనా అని శ్రీ పి. వెంకటసుబ్బయ్య అడిగిన ప్రశ్నకు ఉప ప్రధాని పై విధంగా సమాధానం చెప్పారు. విదేశ ప్రభుత్వాలతో కేంద్రం మాత్రమే చర్చలు జరపాలని శ్రీ వెంకటసుబ్బయ్య వాదించారు.

కేంద్రం ఏర్పరించిన చర్చలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక ఒప్పందం చేసుకొంటే, దాన్ని కేంద్రం మన్నించగలదని అమెకడ్డ ప్రశ్నలకు ఉప ప్రధాని బదులు చెప్పారు.

కేంద్రం ఆమోదించిన పథకాలపై చర్చలకు మాత్రమే రాష్ట్ర మంత్రులు వెడతారని అయన అన్నారు.

తాము వనరులను సమకూర్చుకొనగలిగి, విదేశీ పరిశ్రమలకు అవసరాలకు లభ్యమవుతున్నట్లయితే, మధ్యరకం పరిశ్రమలను రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టడానికి స్వేచ్ఛగలదని శ్రీ డి. సి కొఠారి ప్రశ్నకు శ్రీ దేశాయి సమాధానం చెప్పారు.

13 రాష్ట్రాల బడ్జెట్లలో లోటు ఉండగలదట

లోకసభలో మురార్జీ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 7—రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్లకు సంబంధించి అందుతున్న తాజా అంచనాలనుబట్టి 13 రాష్ట్రాల బడ్జెట్లలో లోటు ఉండగలదని ఉప ప్రధాన మంత్రి శ్రీ మురార్జీ దేశాయి నేడిక్కడ లిఖిత పూర్వకంగా చెప్పారు.

శ్రీ నటరాజసింగ్ చౌదరి ప్రశ్నకు సమాధానంగా ప్రస్తుతం లోటు వివరాలను గురించి చెప్పడం సాధ్యంకాదని అయిన అన్నారు.

కొత్త అంచనాల ప్రకారం 1966-67 కు సంబంధించి 11 రాష్ట్రాల బడ్జెట్లలో 81.23 కోట్ల లోటు ఏర్పడినట్టు అయిన చెప్పారు. ఏడు రాష్ట్రాలు చేసిన పేపర్ డ్రాఫ్టులను తిరిగి చేరిచడానికి కేంద్రం వాటికి అందజేసిన 108 కోట్ల తాత్కాలిక ఋణం కూడా ఈ అంచనాలలోకి వచ్చింది.

రాష్ట్రాలు తమ వనరులను మించి వ్యయాన్ని చేసినందువల్ల ఈ లోటు ఏర్పడినట్టు అయిన చెప్పారు.

లోకసభలో స్పీకర్ మండలింపు

సంయుక్త సోషలిస్టు సభ్యుడు యాదవ్‌కు హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 8— నేడు లోకసభలో మహారా ఎం. పి. సి సంయుక్త సోషలిస్టు సభ్యుడు శ్రీ రామసేవక్ యాదవ్ అసభ్యంగా ప్రవర్తించినందున స్పీకరు శ్రీ సంజీవరెడ్డి హెచ్చరించారు.

శ్రీమతి సుశీలా రోహాట్గి (కాంగ్రెస్) ఇంగ్లీషులో ప్రశ్న వేయగా శ్రీ యాదవ్ "సిగ్గు చెటకు" అని వ్యాఖ్యానించారు.

స్పీకర్ వెంటనే ఆ సభ్యుని మందలించి అవమానకరమైన విధంగా మాట్లాడరాదని హెచ్చరించారు.

పార్లమెంటు సభ్యులే ఒక భాష మాట్లాడే చాంపట్లు అవహేళనగా ప్రవర్తించి నప్పుడు ఇతర ప్రజలు సభ్యంగా ప్రవర్తించు తారని ఎలా ఆశించడమన్నది శ్రీ సంజీవరెడ్డి అడిగారు.

హిందీ ప్రాంతాలవారు తమ మాతృభాషలోనే మాటాడాలని శ్రీ యాదవ్ సమాధాన మివ్వబోగా ఎలుగుపు సభ్యుడు అయినప్పటికీ వ్యతిరేకంగా అనుకూలంగా వాగ్వివాదానికి దిగారు.

స్పీకర్ ఏ సభ్యుడైనా తనకు ఇష్టమొచ్చిన భాషను మాట్లాడవచ్చునని, సభ్యుని వాదనను తాను అంగీకరించబోమన్నారు. ఏ సభ్యుడైనా ఇంగ్లీషులో ప్రశ్నిస్తే లేదా లోపే సమాధానం ఇవ్వబడుతుందని లోకసభ ప్రధాని తెలిపారు. ఇది పార్లమెంటు సాంప్రదాయమని మనిచారు.

బెంగాలీలో ఉంగ్రి భిన్నత పరిపోషణ ప్రశ్నకు అధికారాన్ని సమర్పించారు. వారి ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి పరచడం తమ లక్ష్యం తప్పక్కుండా బెంగాలీ ముఖ్యమంత్రి విన్న తెలియజేస్తే తలపెట్టి వార్త.

బందరులో తుపాను వాతావరణం

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

బందరు, డిసెంబరు 8— ఈ ప్రాంతంలో తుపాను వాతావరణం ఏర్పడుతున్నది. నేటి ఉదయం నుంచి మేఘాలు దట్టంగా కమ్ముకొంటున్నాయి. చీకట్లు అవరిస్తున్నాయి. చలిగాలులు తీవ్రంగా వీస్తున్నాయి. మధ్యాహ్నం నుంచి వర్షం కూడా ప్రారంభమైనది.

ఇది ఇలా వుండగా, సముద్రం పోటు క్షణ క్షణానికి హెచ్చుతున్నది.

గాలి పీడనం కి రెండు నుంచి ఎనిమిదికి పెరిగింది.

పెనుగాలులతో భారీ వర్షాలు తుపానే మూడన ఉన్నాయని భావిస్తున్నారు.

చైనాలో సాయుధ సంఘర్షణలు

తైపే, డిసెంబరు 8—మావో అనుకూలురు అరికారాన్ని హస్తగతం చేసుకొన్నారని చెప్పబడే ప్రాంతాలలో తిరిగి సాయుధ సంఘర్షణలు చెలరేగినట్టు కొమింగ్‌టాంగ్ చైనా గూఢచారి శాఖకు అందిన సమాచారం ద్వారా వెల్లడయింది.

ఎ. బి. రాజు వివరణ

(1వ పేజీ తరువాయి)

దుర్గిక ప్రాంతాలలో ముఖ్యమంత్రి కూడా పర్యటిస్తున్నారని, 18వలేకిన మంత్రి వర్గం సమావేశంలో ఈ సమస్యపై కొలంబిత చర్చ జరిపి, సహాయక చర్యలను గురించి నిర్ణయం గైకొనవున్నట్టు అయిన వివరించారు.

నిజామాబాద్ మార్కెట్టులో ఆ ప్రాంతానికి చెందిన కొందరు ఆరోపించినట్టు ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముతున్నారనే విషయాన్ని శ్రీ రాజు తిరస్కరించారు.

ఇంకా అరవి మూతరకం ధాన్యాలకి మార్కెట్టులో తక్కువ ధర వున్నట్టు అయిన చెప్పారు.

చక్కెరపై పాక్షికంగా కంట్రోలు రద్దు సమస్య

మార్కెట్టులో చక్కెరపై పాక్షికంగా కంట్రోలు రద్దుచేసి విడుదల చిక్కాలను రాష్ట్ర సివిల్ సప్లయిస్ శాఖ పరిశీలిస్తున్నట్టు శ్రీ పి. వి. రాజు వివరణలు తెలియజేశారు.

దోసు పర్యటకులు సరాసరి ఫ్యాక్టరీ నుంచి చక్కెర కొనుగోలుదారు ఒక ఆర్డినెన్సుగా ధర నిర్ణయించే విషయంపై సివిల్ సప్లయిస్ శాఖ పరిశీలన జరుపుతున్నట్టు అయిన చెప్పారు.

"పేరుకు పూజనీయ; పని మాత్రం పారిశుద్ధ్యం"

హిందీ భాషా ప్రతిపత్తిపై సుచేతా కృపలానీ వ్యాఖ్య

న్యూఢిల్లీ, డిసెంబర్ 7— హిందీకి సంక్రమించబోయేనున్న ప్రతిపత్తిని నేడు లోకసభలో శ్రీమతి సుచేత కృపలానీ భారతీయుత్రీలోపోల్చారు. దీనిపై అమె "దేవి" అని, కాని అమెను అన్యాగించేది పారిశుద్ధ్య కార్యక్రమమని ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిణి అన్నారు.

అధికారభాషా (సవరణ) బిల్లుపై నేడు లోకసభలో జరిగిన చర్చలో పాల్గొంటూ, ఈ బిల్లుకనుక ప్రస్తుత మున్ను రూపంలో ఆమోదించబడితే హిందీ పేరుకు మాత్రమే అధికార భాషగా వుండుంద్దని, ఆచరణలో మాత్రం ఒట్టిదని అమె అన్నారు.

పేరులో భారతవారి పూజనీయ అని కాని అమెకు మనం అప్పగించేది పారిశుద్ధ్య కార్యక్రమమని, అదే గతి హిందీకి కూడా మనుతుందని అమె అన్నారు.

"బొగ్గుపరిశ్రమ జాతీయకరణ వాంఛనీయంకాదు"

—లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ డిసెంబర్ 7—

బొగ్గు పరిశ్రమను జాతీయం చేయడం ప్రస్తుతం అభిలషణీయం కాదని, అది దేశానికి ఏ విధంగాను తోడ్పడబోదని కేంద్ర ఉక్కు-గనుల శాఖ స్టేట్ మంత్రి శ్రీ పి. సి. సేఠీ నేడు లోకసభలో చెప్పారు.

బొగ్గుపై కంట్రోలు తొలగించడంపై తర్క సందర్భంలో పత్రికలు లేవనెత్తిన అంశాలకు మంత్రి సమాధానమిస్తూ కంట్రోలును తొలగించడం అరిక వ్యవస్థకు హానికరమని ప్రభుత్వం భావించిన పక్షంలో తిరిగి కంట్రోల్ విధించే విషయాన్ని గురించి పరిశీలించగలదని శ్రీ సేఠీ అన్నారు.

కంట్రోలు తొలగింపుపై పత్రికల సమస్యలకు మంత్రి సమాధానమిస్తూ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయ మార్గం లేకపోయిందని అన్నారు. ఈ పథకం ఎలా పనిచేస్తున్నది కొంతకాలం పరిశీలించవలసిందిగా అయిన విజ్ఞప్తిచేశారు.

ఎన్ని లోపాలు వున్నప్పటికీ జాతీయ బొగ్గు పరిశ్రమ అభివృద్ధి సంస్థ బాగానే పని చేస్తున్నదని అయిన అన్నారు.

పాండిచేరిలో మాండ్యం ఏర్పడడం, డిపెరి రైల్వేలను ప్రజల పెడదలవల్ల బొగ్గు వినియోగం కొంతవరకు తగ్గనదని అయిన అన్నారు. బొగ్గు పనివారల వేతనాలు పరిశ్రమకు పెద్ద భారమైనదని అయిన చెప్పారు.

ఈ చెలగాల పేరుగుపనులను పరిశ్రమ పట్టుకొనడానికి బొగ్గుపై కంట్రోల్ తొలగించవలసివచ్చినదని వివరించారు.

ప్రపంచ ఆరోగ్యసంస్థ డైరెక్టర్ పదవి

ఇండియా అభ్యర్థి ఓటమిపై లోకసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, డిసెంబరు 7— ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రాంతీయ డైరెక్టర్ పదవికి పోటీచేసిన ఇండియా అభ్యర్థి ఓటమి నేడు లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రస్తావనకు వచ్చింది.

ఈ విషయంలో ఇండియా తమకు సమన్యాయం జరిగిందా? సంప్రదాయం ప్రభుత్వం ఎటి ఆరోపణలు చేయలేదని జార్జి ఫెర్నాండెజ్ ప్రశ్నకు ఆరోగ్య శాఖ డిప్యూటీ మంత్రి డాక్టర్ ఎస్. చంద్రశేఖర్ సమాధానం చెప్పారు.

ఆరోగ్య శాఖ మాజీ మంత్రిణి డాక్టర్ మలీనాలక్ష్మీ ఇచ్చిన హామీలకు తాము కట్టుబడి వుండలేనని ఏంపాళం ప్రతినిధికి మంత్రి చెప్పారా? అని శ్రీ ఫెర్నాండెజ్ ప్రశ్నించారు.

ఆరోగ్య శాఖ డైరెక్టర్ జనరల్ కు ప్రాంతీయ డైరెక్టర్ పదవికి అభ్యర్థిని ఇండియా ప్రతిపాదించనన్నట్టు తమిళనాడులో కొంతమంది ఆసియన్ ప్రతినిధులకు తాను తెలియజేశానని డాక్టర్ చంద్రశేఖర్ తెలియజేశారు.

ప్రెస్ కౌన్సిల్ పనిచేస్తున్న తీరు

వారంలోపుగా ప్రకటన చేయాలని మంత్రి శ్రీ వి. వి. గిరి ఆదేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 7—ప్రెస్‌కౌన్సిల్ అధ్యక్షుడినుంచి పూర్తిసమాచారం సేకరించి, అది ఎలా చేస్తున్న తీరుపై వారంరోజులలో ఒక ప్రకటన చేయాలని కేంద్ర రేడియో, సమాచార మంత్రి శ్రీ కె. కె. షా, రాజ్యసభ చైర్మన్ శ్రీ వి. వి. గిరి ఆదేశించారు.

ప్రెస్ కౌన్సిల్ పనిచేస్తున్న తీరుపై దర్యాప్తు జరపాలని శ్రీ గంగా శరణ్ సిన్హా చేసిన సూచనపై శ్రీ గిరి ఈ నిర్ణయాన్ని ప్రకటించారు.

పార్లమెంటు ఆమోదించిన చట్టానికి అనుగుణంగా ప్రెస్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. కాబట్టి శ్రీ గంగాశరణ సిన్హా వెలిబుచ్చిన అభిప్రాయాలపై మంత్రి ఒక ప్రకటన చేయాలని శ్రీ గిరి ఆదేశించారు.

ఇది పత్రికలను సంతృప్తిపరచలేదు. ప్రెస్ కౌన్సిల్‌లో ఇతర సభ్యుల అభిప్రాయాలను, కౌన్సిల్ నుంచి ఉపసంహరించుకొన్న వర్కింగ్ జర్నలిస్టుల సమాన్య వారి అభిప్రాయాలను కూడా ఎలేకిలలో పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వం పేర్కొన్నట్టు, శ్రీ వి. వి. గిరి నారాయణ్, శ్రీ త్రిలోక్‌సింగ్ కోరారు.

మంత్రి అన్న ప్రకటన చేసేవరకు సభ్యులు పేర్కొన్న అంశాలన్నింటిని పరిగణనలోకి తీసుకోవాలని శ్రీ వి. వి. గిరి సూచించారు.

హ్యూఢిల్లీ, డిసెంబరు 8 — గత ఆదివారి ఎన్నికలలో శ్రీ కామారెడ్డి వతి రేకంగా ప్రచారంచేసిన వారికి ఏవైనా విదేశ సంస్థ నుంచి ఉన్న ఆధారాలు ప్రభుత్వానికి లభ్యం కాలేదని రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ జె. పి. చౌహాన్ తెలిపారు.

పశ్చిమ బెంగాల్‌లో మార్క్సిస్టుల అరెస్టులు

కలకత్తా, డిసెంబర్ 7 — పశ్చిమ బెంగాల్‌లో వివిధ ప్రాంతాలలో తమ పార్టీ కార్యకర్తలను పెద్దయెత్తున అరెస్టుచేస్తున్నట్టు తమకు వార్తలు చేరినవని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ దినపత్రిక సంపాదకుడు శ్రీ సరోజ్ ముఖర్జీని నేటి సాయంత్రం అరెస్టుచేసినట్టు పోలీసు అధికారులు చెప్పారు. 24 పరగణాలు, హౌరా, హుగ్లీ జిల్లాలలో నేడు సగటు 60 మందిని కస్టడీలోకి తీసుకున్నట్టు పార్టీ ప్రతినిధి తెలియజేశారు.

నిత్యానంద కనుంగో

బీహార్ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం

పాట్నా, డిసెంబరు 7— శ్రీ నిత్యానంద కనుంగో నేటి సాయంత్రం రాజభవన్‌లో బీహార్ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు.

పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆర్. ఎస్. నరసింహం హిందీలో ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి బీహార్ ముఖ్యమంత్రి శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా, క్యాబినెట్ మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు, స్పీకర్ శ్రీ దారోగా రాయ్, శాసనమండలి అధ్యక్షుడు శ్రీ డి. కిరణ్ సింగ్, అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ మహేష్ ప్రసాద్ సిన్హా, ఎంపీలు, అధికారులు, అనధికారులు హాజరైనారు.

ఆంధ్రా యూనివర్శిటీ
ప్రకటన

1968 మార్చి-ఏప్రిల్‌లో జరగబోవు ఈ దిగువ పరీక్షలు వాటికెదురుగా పదర్శించిన ఆయా తేదీల నుంచి ప్రారంభమవుతాయి. ఈ పరీక్షలకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు సరియైన అయిడెంటిఫికేషన్ సర్టిఫికెట్టును పొంది వారు ఎన్నుకొనిన సెంటరుకు మూడు రోజులు ముందుగా వెళ్ళి, పంపించిన సెంటరు చీఫ్ సూపరింటెండెంటు నుంచి వ్యక్తిగతంగా హాల్ టికెట్లను పొందవచ్చును.

మెట్రిక్యులేషన్, ప్రీ-యూనివర్శిటీ, బి. ఎ., బి. ఎస్‌సి; బి.కామ్. (ఎస్. ఆర్.), బి. ఎ., బి. ఎస్‌సి. బి.కామ్. (ఆర్ ఆర్.) మొదటి సంవత్సరాంతాన	20-3-1968
బి. ఎ., బి. ఎస్‌సి., బి.కామ్ (ఆర్. ఆర్.) మూడవ సంవత్సరాంతాన	25-3-1968
బి. ఎ., బి. ఎస్‌సి., బి.కామ్. (ఆర్. ఆర్.) రెండవ సంవత్సరాంతాన	మొదటి సంవత్సరం ఎరిక్‌కల తరువాత జరుగు తాయి.
ఓరియంటల్ టైటిల్స్	1-4-1968

గమనిక: పై టర్‌వద్ద పరిమితిలో లభ్యమయ్యే వసతిని దృష్టిలో ఉంచుకొని, అభ్యర్థి ముందుగా ఇ దేమేషన్ ఇచ్చి అభ్యర్థి వెంట్టు లేనుకొనిన సెంటరుగాక మిగిలిన ఏ సెంటరునయినా దూపే అధికారం యూనివర్శిటీకున్నదని మెట్రిక్యులేషన్ పరీక్షల బోఅరయ్యే అభ్యర్థుల దృష్టికి తెవడమైనది.

ఉత్తర్వు పై
(సం) ఎస్. అప్పారావు,
కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.
24-11-1967.

భీమవరం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, మదనపల్లి, కడిరి, కర్నూలు, అనంతపురం, వెల్లూరు, మద్రాసులకు నిలుపు

మీజబ్బులన్నింటికి కనురాజ్ వండిట
దుర్గాదత్త శర్మ
వైద్య వాదస్పతిని సంప్రదించండి.

భీమవరం: 8 డిసెంబరు (ఉ॥ 7.30 నుంచి సా॥ 8.00 గం॥ వరకు), కింగ్ కోఠి జాయింట్ ఆఫీసు రోడ్డు, ఫోన్: 118
విజయవాడ: 10 డిసెంబరు (ఉ॥ 7.30 నుంచి మ॥ 1.00 గం॥ వరకు మరియు సా॥ 4.00 నుంచి 7.00 గం॥ వరకు), పెర్కిన్ హోటల్, మునుకి బిల్డింగు, గాంధీనగర్, ఫోన్: 2895.
గుంటూరు: 11 డిసెంబరు (ఉ॥ 7.30 నుంచి సా॥ 6.00 గం॥ వరకు) ఉదిపి కృష్ణబిలాస్, లేపన్ రోడ్డు, ఫోన్: 181.
ఒంగోలు: 12 డిసెంబరు (ఉ॥ 7.30 నుంచి సా॥ 6.00 గం॥ వరకు), హోటల్ అభిలాష, జి. టి. రోడ్డు, ఫోన్ 171
నెల్లూరు: 13 డిసెంబరు (ఉ॥ 7.30 నుంచి సా॥ 6.00 గం॥ వరకు), కోమల లాడ్జి, కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, ఎదుట, ఫోన్: 876.
తిరుపతి: 14 డిసెంబరు (ఉ॥ 7.30 నుంచి సా॥ 6.00 గం॥ వరకు) బాలజీలడ్జి ఫోన్: 4
మదనపల్లి: 15 డిసెంబరు (ఉ॥ 7.30 నుంచి సా॥ 6.00 గం॥ వరకు), ఆశోకా హోటల్.
కడిరి: 16 డిసెంబరు (ఉ॥ 7.30 నుంచి సా॥ 6.00 గం॥ వరకు) జైరామ్ విలాస్, పోస్టు ఆఫీసు రోడ్డు.
కర్నూలు: 17 డిసెంబరు (ఉ॥ 7.30 నుంచి సా॥ 6.00 గం॥ వరకు), వుడ్ లాండ్స్ హోటల్, ఫోన్: 220.
అనంతపురం: 18 డిసెంబరు (ఉ॥ 7.30 నుంచి సా॥ 6.00 గం॥ వరకు), రాయల్ థియేటరు దూమ్, బిద్రి బిల్డింగు, బళ్ళారి రోడ్డు.
వెల్లూరు: 19 డిసెంబరు (ఉ॥ 7.30 నుంచి సా॥ 6.00 గం॥ వరకు), వ్యాలసలాడ్జి, నెం. 5 కె. వి. ఎస్., చట్టవీధి, ఫోన్: 172.
మద్రాసు: 20, 21 డిసెంబరు (ఉ॥ 7.30 నుంచి మ॥ 1.00 గం॥ వరకు మరియు సా॥ 4.00 నుంచి 7.00 గం॥ వరకు), వుడ్ లాండ్స్ హోటల్, ఎడ్వర్డ్ ఇలియట్ రోడ్డు మైలాపూరు, ఫోన్: 83111.

వీరు క్షణం కూడా ఆలస్యముకాకుండుటకు విమానంలో ప్రయాణం చేయుదురు, పై కార్యక్రమం గుర్తుంచుకొని వారిగొప్ప వైద్యులతో పొందండి.

గుండె జబ్బులు • భగందరము • కీళ్ళ నొప్పులు • నరములు దవుర్బల్యము • మూర్ఛ • ఉబ్బసము • ఉరికాయ వ్యాధులు • అతి మూత్రము • మూలవ్యాధులు • విపరీత్తములు • శ్వేతకుష్ఠు సంజీవ్యాధులకు ఇతర రకములైన అనేక నివారణలకు:

KALPA PHARMACY,
NAVRATNA CHOWK,
JULLUNDUR CITY.
KP-NP 121

బ్యాంకులపై ప్రభుత్వ అజమాయిషీకి శాసనం

ముఖ్యాంశాలను రూపొందించినట్టు వార్త

న్యూఢిల్లీ, డిసెంబర్ 8—

బ్యాంకులపై ప్రభుత్వ అజమాయిషీకి ప్రభుత్వం రూపొందించుతున్న శాసనం ప్రధానాంశాలను నిర్ణయించడం జరిగిందని తెలుస్తున్నది.

బ్యాంకులపై ప్రభుత్వ అజమాయిషీకి సంబంధించిన ఎత్తుకానికి సంబంధించి ఉపప్రధాని, ఆర్థికమంత్రి శ్రీ మురార్జి దేశాయ్ పార్లమెంటులో త్వరలో ఒక ప్రకటన చేస్తారని, పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోనే ఆయన ఈ బిల్లును ప్రతిపాదించుతారని తెలుస్తున్నది.

బ్యాంకులపై ప్రభుత్వ అజమాయిషీకి చేయనున్న శాసనంలోని ప్రధానాంశాలు: డైరెక్టర్ బోర్డు పునర్నిర్మాణానికి అవకాశాన్ని కల్పించడం. రెండు బ్యాంకులు ఇతర బ్యాంకులు అప్పులిచ్చేటపై అధికారాలను హెచ్చించడం. ఈ విషయంలో క్రమంగానే జాతీయ పరపతి సమితిని ఏర్పరచడానికి ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

విదేశీ వహకారానికై కొత్తగా ఒప్పందాలు చేసుకొనడానికి అనుసరించదలచిన విధానాన్ని కేంద్రప్రభుత్వం సమీక్షించినట్టు తెలుస్తున్నది. పరిశ్రమల మంత్రిత్వశాఖ ఈ సంబంధంగా ఒక స్కీమును సిద్ధం చేసింది. ఆ స్కీముమీద ముదలియార్ కమిటీ త్వరలో అధ్యయనం జరుపుతుంది. దాని వివరాలు త్వరలో విదేశీ వహకారానికి సంబంధించిన ఒప్పందాలను చేసుకొనవలసి ఉంటుంది.

దేశ సమైక్యం అవశ్యకత

ప్రధాని ఇందిర ఉద్బోధ

న్యూఢిల్లీ, డిసెంబర్ 8— కొన్ని ప్రాంతాలలో భాషా ఆందోళనలు సాగుతున్న దృష్ట్యా దేశంలో సమైక్య సాధన ప్రాముఖ్యం ఎంతైన కలదని ప్రధాని ఇందిరా గాంధి పత్రికాముఖంగా అన్నారు.

వెంటనే హిందీని నేర్చుకొనవలసిందిగా ఎవరినైనా ఒత్తిడి చేసే అవసరం లేదని, అది ఆచరణ సాధ్యంకూడా కాదని ఆమె అన్నారు.

ఇండియా కంఠతకు ఒక అనుసంధాన భాష అవసరమని, హిందీయే అందుకు అనువైనదని ఆమె చెప్పారు.

ఢిల్లీ కాంగ్రెసు సభ్యులు, ముగ్గురు పార్లమెంటు సభ్యులు ఇటీవల జరిపిన పర్యటనలో ప్రధానాంశాలు తెలుపుతూ ఆమె ఈ విధంగా పేర్కొన్నారు.

అంతర్జాతీయ వ్యవహారాలకు శాంతియుత అవసరమని ఆమె అన్నారు.

అధికార భాషా (సవరణ) బిల్లులో స్పష్టీకరణ ప్రధాని నెహ్రూ హిందీయేతర ప్రాంతాల ప్రజలకిచ్చిన హామీని చేర్చడం జరిగిందని ఆమె అన్నారు.

పశ్చిమ బెంగాల్‌కు ఆహార ధాన్యాలు

కేంద్రం వైఖరిపై ముఖ్యమంత్రి సవరణ

కలకత్తా, డిసెంబర్ 8— పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వం మారిన తర్వాత కేంద్రం ఆహారధాన్యాల సరఫరాను పెంచి నట్లు భావించడం తప్పని పొరపాటు అని ముఖ్యమంత్రి డాక్టర్ పి. సి. ఘోష్ నే దిక్కుడిచెప్పారు.

ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ ఆహారధాన్యాల విషయంలో మే మూడు నెలవరి వాటాకుమించి కేంద్రం అదనంగా సరఫరాచేయలేదని ఆయన చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం బర్తరఫ్ అయిన తర్వాత దాని పట్ల "ఎడిచాతం" చూపుతున్నదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూదిరిపాద్ ఇటీవల చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ డాక్టర్ ఘోష్ పైవిధంగా అన్నారు.

పశ్చిమ బెంగాల్ ఆహారధాన్యాల అవసరాలను తీర్చడానికి కేంద్రం కొయంబత్తూరు కృషి చేయగలదన్న అభిప్రాయం తాను శ్రీ జగజీవన్‌రామ్‌తో జరిపిన చర్చలలో వ్యక్తమైనదని డాక్టర్ ఘోష్ అన్నారు.

కలకత్తాలో సహా పశ్చిమ బెంగాల్‌లో ఆహారధాన్యాల తలపరి కోటాను 1750 గ్రాముల నుంచి 2250 గ్రాములకు పెంచాలని తాను కర్ణాటకి చెప్పినట్టు ముఖ్యమంత్రి తెలియజేశారు.

మదురైలో ప్రాచీనమైన టెక్స్‌టైల్ మిల్లు మూసివేత

మదురై, డిసెంబర్ 8— ఇక్కడ రాజా మిల్స్ అను వస్త్రాల ఫ్యాక్టరీ జనవరి 13వ తేదీనుంచి ఆర్థిక సంబంధమైన ఇబ్బందుల కారణంగా మూతపడుతున్నది.

ఇది జిల్లాలోని టెక్స్‌టైల్ మిల్లులలో కెల్లా ప్రాచీనమైనది. దీనిలో 12 వేల కడుపు వున్నాయి.

మిల్లును మూసివేస్తున్నట్టుగా తెల్పుతూ 850 మంది కార్మికులకు నోటీసులు పంపారు.

ఢిల్లీలో లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంలో జరిగిన సంగీత సమ్మేళనంలో ప్రధాని ఇందిర, ఉపప్రధాని మురార్జీ దేశాయ్‌ని, ఉపరాష్ట్రపతి శ్రీ గిరిని చిత్రంలో చూడవచ్చు

ప్రధాని గాంధికి అజయ్‌ముఖర్జీ లేఖ

ఫ్రంట్ కోర్కెలను ఆమోదించకపోతే శాంతియుత ప్రతిఘటన తప్పదట

కలకత్తా, డిసెంబర్ 8— యునైటెడ్ ఫ్రంట్ ప్రతిపాదించిన పంచసూత్ర కార్యక్రమాన్ని అమలు జరపకపోతే 18వ తేదీ నుంచి నియంత్రిత స్థాయిలో ప్రశాంతంగా నిరసన ప్రదర్శనలు జరుగుతాయని బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ ప్రధాని శ్రీమతి గాంధికి వ్రాసిన లేఖలో తెలియజేశారు.

ప్రధానికి పంపిన లేఖ ప్రతిని విన్నరాత్రి యునైటెడ్ ఫ్రంట్ పత్రికలకు విడుదల చేసింది.

శ్రీ ముఖర్జీ తన లేఖలో ఈ క్రింది విషయాలు తెలియజేశారు.

"పశ్చిమ బెంగాల్ యునైటెడ్ ఫ్రంట్ మూడవ తేదీన చేసిన తీర్మానాన్ని మీకు పంపడానికి నాకు అధికారం ఇవ్వబడింది. డిసెంబర్ 17వ తేదీకి ఈ క్రింది కోర్కెలను తీర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

1. ఘోష్ మంత్రివర్గాన్ని తొలగించడం.
2. పశ్చిమ బెంగాల్ గవర్నరును తొలగించడం.
3. ముఖర్జీ మంత్రివర్గాన్ని పునరుద్ధరించడం.
4. ముఖర్జీ మంత్రివర్గాన్ని రద్దు చేసిన దగ్గరనుంచి ఏర్పిందబడిన నిర్బంధాలను తొలగించడం.
5. ముఖర్జీ మంత్రివర్గాన్ని రాజ్యాంగ విరుద్ధంగా రద్దు చేయడానికి వ్యతిరేకంగా జరిగిన ఆందోళన సందర్భంలో అరెస్టు చేయబడిన వారిని విడుదల చేయడం.

రూపాయి విలువ తగ్గింపుకై ఒత్తిడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 8— రూపాయి విలువ తగ్గించాలని కొన్ని విదేశీ ప్రభుత్వాలు భారత ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాయన్న వార్త పరికాదని విన్న రాజ్యసభలో ఉపప్రధాని, ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయి తెలిపారు.

"పన్నుల తగ్గింపుకు అవకాశం లేదు"

-శ్రీ మురార్జీదేశాయ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 8—

పన్నుల తగ్గింపు అవకాశాలులేవని నేడు ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ స్పష్టం చేశారు.

ఎరువుల పథకానికి పరపతి సౌకర్యాల కల్పన, ఎరువుల ఎంపికానికి సంబంధించిన మూడురోజుల గోష్ఠిని ప్రారంభిస్తూ ఉపప్రధాని, ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ ప్రభుత్వం పెట్టుబడులను పెట్టడానికై నిధులు కావాలని, ఆ నిమిత్తమై పొదుపు అవసరమని, పన్నులను ఏ మాత్రం తగ్గించినా ఆర్థిక వనరులు దెబ్బతిని పారిశ్రామిక అభివృద్ధి కుంటుపడుతుందని వివరించారు. భారత ఎరువుల సంఘం చైర్మన్ శ్రీ ఎం. కె. కె. నాయర్ వెలిబుచ్చిన కోర్కెను ప్రస్తావిస్తూ పైవిధంగా తెలిపారు.

శ్రీ ఎం. కె. కె. నాయర్ ఎరువుల తయారీ యంత్రసామగ్రిపై దిగుమతి పన్నును, రసాయనిక ఎరువులపై వేసే కొన్ని పన్నులను తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

అన్ని పరిశ్రమలు పన్నుల మినహాయింపునుకోరుతున్నాయని, ఈ రోజుల్లో ఇదొక అలవాటుగా మారిందని శ్రీ దేశాయ్ అన్నారు. ధరలను తగ్గించడానికి పన్నులు తగ్గించడం సరియైన మార్గం కాదని, ధరలు అధికంగా వున్నప్పుడే ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించే విషయంలో పరిశ్రమలు జాగ్రత్త పడడం లేదని వ్యక్తమవుతున్నదని, సమర్థంగా పనిని చేయించి, సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించుకొని, వృథా వ్యయాన్ని తగ్గించాలని, కేవలం పన్నుల తగ్గింపును కోరరాదని శ్రీ దేశాయ్ సలహా ఇచ్చారు.

ఎరువుల వినియోగానికి పరపతి సౌకర్యాలు

సాలీనా రు. 450 కోట మేరకు కల్పించాలని అంచనా

న్యూఢిల్లీ, డిసెంబర్ 8— రైతులకు రసాయనిక ఎరువుల సరఫరాకై సాలీనా రు. 450 కోట్లమేరకు పరపతి సౌకర్యాన్ని కల్పించవలసి వుంటుందని భారత ఎరువుల సంఘం చైర్‌మెన్ శ్రీ ఎం. కె. కె. నాయర్ నేడు అంచనా వేశారు.

మన దేశంలో 80 శాతం మేరకు మాత్రమే ఎరువులు రైతులకు పరపతి పాతిపై సరఫరా చేయబడుతున్నాయని ఆయన తమ సంఘం 12వ వార్షిక సమావేశంలో తెలిపారు.

ఎరువుల ఉత్పత్తిలక్ష్యాన్ని అందుకొనగలమన్న ఆశాభావాన్ని శ్రీ నాయర్ వ్యక్తం చేశారు. రసాయనిక ఎరువుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించే స్థితిలో మన దేశం ఉన్నదని, ఎరువుల పరిశ్రమకు సంబంధించిన సాంకేతిక, ఇంజనీరింగ్ విజ్ఞానంలో కూడా మనం స్వయం అధారితం కాగలమని శ్రీ నాయర్ తెలిపారు.

దేశానికి దాదాపుగా ఎరువులను ఉత్పత్తి చేయడంతోనే సరిపోదని, గరిష్ఠ ప్రమాణంలో అవి వినియోగమయ్యేలా చూడాలని, ఆ దృష్టితో వ్యవసాయ పరపతి సౌకర్యాలను కల్పించాలని ఆయన కోరారు.

అస్సాం రాష్ట్రం పునర్వ్యవస్థీకరణ సమస్య

జనవరి 13 ప్రకటన నుంచి ప్రభుత్వం వెనుదీయదని ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 8— అస్సాం పునర్వ్యవస్థీకరణకు సంబంధించి జనవరి 13న ప్రభుత్వం చేసిన ప్రకటనను నుంచి అది వెనుదీయబోదనే ఆరోపణ నిరాధారమైనదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఇక్కడ అన్నారు.

ప్రభుత్వం తన ప్రకటనను వెనుకంజ వేయగలదని హిల్ నాయకులలో ఏర్పడిన అభిప్రాయాన్ని అస్సాం హిల్ లేబర్ ప్రతినిధి పార్లమెంటు సభ్యుడు శ్రీ జి. జి. స్వెల్ ప్రధాని దృష్టికి తీసుకువెళ్ళగా, అటువంటి ఉద్దేశ్యాలను ప్రభుత్వానికి ఆపాదించడానికి ప్రయత్నించరాదని ఆమె అన్నారు.

అస్సాం పునర్వ్యవస్థీకరణకు సంబంధించి తమ వాదనను కాంగ్రెసుపార్టీ కార్యవర్గం సమావేశంలో వివరించడానికి శ్రీ స్వెల్, శ్రీ నికొలాసిరాయిని ఆహ్వానించారు.

వాళ్ళే లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానంగా ఈ సమస్యను బాధించదా వేయాలనే తలంపు ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదని హోం మంత్రి శ్రీ చవాన్ అన్నారు. అయితే ఈ విషయం ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో చర్చకు వస్తుందో రాదో తాము చెప్పలేమని ఆయన అన్నారు. తమ వాదనను వివరించడానికి అస్సాం నాయకులు అవకాశమిచ్చిన పద్ధతిని ఆయన అభినందించారు.

ఈ విషయంపై పార్లమెంటు తుది నిర్ణయం చేయవలసి ఉన్నందున అస్సాం నాయకుల వివరణ సదుద్దేశానికి దారితీయగలదని ఆయన అన్నారు.

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం

సీనియర్ అధికారులను ఘెరావ్ చేస్తూ కార్మికుల ప్రదర్శనలు

కలకత్తా, డిసెంబర్ 8— అడుగు ఉద్యోగులను సస్పెండు చేస్తూ దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం యాజమాన్యం ఉత్తర్వు జారీచేసినందుకు నిరసనను తెలుపుతూ దాదాపు రెండువేల పనివారలు నిన్న కర్మాగారం సీనియర్ అధికారులను ఘెరావ్ చేశారు. వారు సస్పెన్షను ఉత్తర్వులను ఉపసంహరించవలసిందిగా కోరారు.

పోలీసులు వచ్చి తోక్యం చేసుకున్న తర్వాత కొని పనివారలు చెదరిపోలేదు. మొన్న కూడా కార్మికులు ఇట్టి ప్రదర్శనలు ఇలాగా పోలీసులు 46 మందిని అరెస్టు చేశారు.

కేరళ రాష్ట్రానికి విద్యుచ్ఛక్తి గ్రిడ్

త్వరలో నిర్మాణం పూర్తి

తిరువేంద్రమ్, డిసెంబర్ 8— వచ్చే సంవత్సరం మధ్య నుంచి కేరళ గ్రిడ్ ద్వారా కేరళ రాష్ట్రానికి అంతటికి విద్యుచ్ఛక్తి సరఫరా అవుతుంది.

కేరళ రాష్ట్రంలోని మద్రాస్ ప్రాంతానికి ప్రస్తుతం మద్రాసు, మైసూరులనుంచి కొంటున్న విద్యుచ్ఛక్తి సరఫరా చెస్తున్నారు.

మంబూరును మిగతా కేరళతో కలిపే ట్రాన్స్‌మిషన్ లైన్ల ఏర్పాటు కొనసాగుతున్నది. ఈ పనులు త్వరలో పూర్తిచేయగలరు. దీనితో కేరళ విద్యుచ్ఛక్తి గ్రిడ్ నిర్మాణం పూర్తి అవుతుంది.

కేరళలో ఎం. జి. ఓ. ల కరవుభత్యం హెచ్చింపు

తిరువేంద్రం, డిసెంబర్ 8— కేరళ ప్రభుత్వం తన ఉద్యోగులకు డిసెంబరు ఒకటవ తేదీనుంచి కేంద్ర ప్రభుత్వం రేట్ల ప్రకారం కరవుభత్యాన్ని చెల్లించడానికి నిశ్చయించింది.

పార్టైమ్ ఉద్యోగులకు, స్థానిక సంస్థల సిబ్బందికి మాత్రం ఈ సౌకర్యం లభించదు.

ఈ నిర్ణయం పలితంగా రాష్ట్ర ప్రభుత్వానికి సాలీనా అదనంగా 4.63 కోట్ల రూపాయల సొమ్ము ఖర్చు కాగలదని అధికార ప్రతినిధి చెప్పారు.

పార్టైమ్, స్థానిక సంస్థల ఉద్యోగుల కోర్కెలను వచ్చేవారంలో పరిశీలిస్తాం.

యు. పి. ముఖ్యమంత్రి రాజీనామా ఉద్దేశం

విరమింపచేయడానికి సంయుక్త విధాయక దళ్ నాయకుల ప్రయత్నాలు

లక్నో, డిసెంబర్ 8—

సంయుక్త విధాయక్ దళ్ నాయకత్వానికి యు. పి. ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ రాజీనామా చేయదలచినటు ప్రకటన చేయడంతో దళ్‌లోని అన్ని పార్టీలమధ్య ఐక్యత పెరిగింది.

ఎస్. ఎస్. పి, ఇంకా నాయకత్వం విషయమై ఒక నిర్ణయానికి రావలసివున్న దళ్‌లోని మిగతా పార్టీలు శ్రీ చరణ్‌సింగ్‌ను బలపరచే విషయమై సమస్యను సంప్రదించుకుంటున్నాయి.

చరణ్‌సింగ్ దళ్ నాయకత్వానికి రాజీనామా ఇచ్చే విషయంలో యు. పి. లో కాంగ్రెసేతర ప్రభుత్వం పతనమవడం తప్పదని ఈ పార్టీలు భావిస్తున్నాయి. అందువల్ల దళ్ నిచ్చిత్తి [illegible] అవి కృషి చేస్తున్నాయి. శ్రీ చరణ్‌సింగ్ తన [illegible] మూడుకొనేలా ప్రయత్నం జరుగుతున్నది.

సంయుక్త విధాయక్ దళ్‌లోని కొందరు ముఖ్యులు ఈ విషయమై నేడు సంప్రతింపులు జరిపారు. ముఖ్యమంత్రి ఆయన అభిప్రాయం మార్చుకొనేలా వారు ప్రయత్నించవచ్చునని తెలుస్తున్నది.

ధాన్యం అధికోత్పత్తిలో పంజాబ్ అపూర్వ కృషి

లూధియానా, డిసెంబర్ 8— పంజాబ్‌లో ఈ సంవత్సరం ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరగగలదని, నిరుడు సుమారు 42 లక్షల టన్నుల ధాన్యోత్పత్తి జరగగా, ఈ యేడాది అది 50 లక్షల టన్నుల వరకు హెచ్చగలదని భావిస్తున్నామని వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గుర్నామ్‌సింగ్ మొన్న ఇక్కడ విలేకరులకు చెప్పారు.

కాంగ్రెసేతర ప్రభుత్వ నాయకుల సమావేశం

కలకత్తాలో ఏర్పాటుకు ప్రయత్నాలు

కలకత్తాలో ఏర్పాటుకు ప్రయత్నాలు

కలకత్తా, డిసెంబర్ 8— కాంగ్రెసేతర ప్రభుత్వ నాయకుల సమావేశాన్ని కలకత్తాలో జరపాలని శ్రీ అజయ్ ముఖర్జీ సూచించినట్టు కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నిన్న విలేకరులకు చెప్పారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ వాటిని కూల్చివేయడానికి ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను సమర్థంగా ప్రతిఘటించడానికి అవలంబించదగు మార్గాలను అన్వేషించడం ఈ సమావేశం ఉద్దేశం.

శ్రీ నంబూద్రిపాద్ న్యూఢిల్లీ నుంచి ఇక్కడికి తిరిగి రాగానే విషయాన్ని పశ్చిమబంగాలలో విలేకరులతో మాట్లాడుతూ ఇట్టి సమావేశాన్ని జరపాలన్న ప్రతిపాదన సర్వత్రా హర్షధాయకమైనదన్నారు.

శ్రీ ముఖర్జీ సూచనను తెలుపుతూ కాంగ్రెసేతర ప్రభుత్వ నాయకులకు తాను లేఖ వ్రాసినట్టు శ్రీ నంబూద్రిపాద్ తెలిపారు.

వెనుకబడిన దేశాలకు ఆస్ట్రేలియా సహాయం

ఇండియా మంత్రి శ్రీ దినేష్ సింగ్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 8— వర్ధమాన దేశాలకు ఇతోధికంగా సహాయాన్ని కోరేందుకు అడుగుపెట్టుకుగల ప్రతినిధి వర్గం మొన్న ఇక్కడికి వచ్చింది.

77 దేశాల తరఫున వచ్చిన ప్రతినిధి వర్గానికి ఇండియా వాణిజ్య శాఖమంత్రి దినేష్‌సింగ్ నాయకత్వంవహిస్తున్నారు. ప్రతినిధి వర్గం ఆస్ట్రేలియా, జపాన్, న్యూజీలాండ్‌లను సందర్శిస్తుంది.

ఆస్ట్రేలియా జాతీయ ఉత్పత్తిలో నూటికి ఒకవంతు భాగాన్ని అభివృద్ధిజెందుతున్న దేశాలలో పెట్టుబడి పెట్టాలని వెనుకబడిన దేశాల ప్రతినిధివర్గం కోరగలదు.

అభివృద్ధి జెందుతున్న దేశాలు ఆస్ట్రేలియాతో ఎటువంటి లేకుండా వాణిజ్యం పెంపొందించుకొనడానికి నడుపాయాలను కల్పించవలసిందని కోరగలమని శ్రీ దినేష్ సింగ్ తెలిపారు.

దీర్ఘకాలిక ప్రాతిపదికపై ఆస్ట్రేలియా సాంకేతిక సహాయాన్ని యివ్వగలదని ఆయన అన్నారు.

ఆస్ట్రేలియా ఇండియాలు సయోగంగా అనేక వస్తువుల ఉత్పత్తిలో కృషి చేయవచ్చునని ఆయన తెలిపారు.

ఐక్యరాజ్యసమితికి వియత్నాంగ్ ప్రతినిధులు

రావడానికి అనుమతి కోరినట్టు ఆర్థర్ గోల్డ్‌బర్గ్ వెల్లడి

న్యూయార్క్, డిసెంబర్ 8—

ఐక్యరాజ్య సమితి ఇదరు ప్రతినిధులను పంపవలసిందని వియత్నాంగ్ గెరిలాలకు చెందిన వియత్నాం జాతీయ విముక్తి సంఘటనను కోరినట్టు అమెరికా ప్రతినిధి గోల్డ్‌బర్గ్ నిన్న వెల్లడించారు.

వియత్నాంగ్ ప్రతినిధులను ఎందుకు ఆహ్వానించినది వివరాలు వెల్లడించడానికి ఆయన నిరాకరించారు.

సమితిలో తమకు ప్రత్యేక హోదా కల్పించాలని వియత్నాంగ్ ప్రతినిధులు కోరలేదని కూడా గోల్డ్‌బర్గ్ వెల్లడించారు.

సమితి ప్రధాన కార్యాలయంలో వుంటూ తమ విధులను నిర్వహించడానికి వారు అనుమతి కోరారని. పత్రికలవారికి, రేడియో, టెలివిజన్ సంస్థలకు ఇంటర్వ్యూలు ఇవ్వకుండా వుండజాలమని కూడా స్పష్టపరచారని ఆయన వివరించారు. కడచిన నవంబరులో వచ్చిన ప్రతిపాదన ఎక్కువ ముగిసినప్పటికి భావిస్తున్నామని గోల్డ్‌బర్గ్ అన్నారు.

గోల్డ్‌బర్గ్ రాజీనామా పదంతులు

సమితి అమెరికా ప్రతినిధి పదవికి గోల్డ్‌బర్గ్ రాజీనామా చేయనందరని వస్తున్న వదంతులను ఖండించడానికి లేదా ధృవపరచడానికి నిన్న ఆయన నిరాకరించారు.

"ఇదంతా ఊహాగానానికి సంబంధించిందని" అని ఆయనతనను కలవనుకున్న వత్తి కలవారితో అన్నారు. "నేను రాజీనామా చేయలేదు." అని ఆయన అన్నారు.

వియత్నాం సమస్యపై అమెరికా ప్రెసిడెంట్‌తో గోల్డ్‌బర్గుకు అభిప్రాయభేదాలున్నట్టు చెప్పబడుతున్నది.

గోల్డ్‌బర్గ్ ప్రస్తుత పదవికి రాజీనామా యిచ్చిన పక్షంలో న్యాయవాద వృత్తిని స్వీకరించగలరని అంటున్నారు. ఇందుకు తగిన ఎర్పాటును ఆయనచేసుకొంటున్నారు. గోల్డ్‌బర్గ్ సుప్రీంకోర్టు మాజీన్యాయమూర్తి.

వియత్నాం సమస్యను శాంతి సంఘంలో ఉన్చించాలని అమెరికా ప్రెసిడెంట్ సూచించారని. అయితే ముందుగా అమెరికా సమాన దాడులను నిరమించవలసి వుంటుందని గోల్డ్‌బర్గ్ సూచించారని. ఈ ప్రతిపాదనను అమెరికా ప్రెసిడెంట్ తిరస్కరించారని తెలుస్తున్నది.

వియత్నాంగ్ గెరిల్లాల లొంగుబాటు

88 మంది వియత్నాంగ్ గెరిల్లాలు మొన్న మంగళవారంనాడు అమెరికన్ దళాలకు లొంగిపట్టు పైనిక ప్రతినిధి తెలిపారు. ఇంతమంది వియత్నాం యుద్ధంలో లొంగిపోవడం జరగలేదని ఆ ప్రతినిధి అన్నారు.

లొంగిపోయినవారిలో ప్లటూన్ కమాండర్, మరొక సర్జు కూడా వున్నారు. గెరిల్లా దళం వద్ద అయిదు ఆయుధాలున్నాయి. ఈ గెరిల్లాలు వియత్నాంగ్ ఆర్మీ సంబంధి ప్రాంతానికి చెందినవారు.

వియత్నాంలో అమెరికా విధానాలు: సిహనౌక్ విమర్శ

సింగపూర్ ప్రధాని గౌరవార్థం ఇచ్చిన విందు సందర్భంలో కంబోడియా అధినేత ప్రిన్స్ నరోడమ్ సిహనౌక్ మాట్లాడుతూ, వియత్నాంలో అమెరికా అవలంబిస్తున్న విధానాలను తీవ్రంగా విమర్శించారు.

వియత్నాంను సర్వనాశనం చేయడానికి అమెరికా ప్రయత్నిస్తున్నదని, ప్రజాస్వామ్యం, క్రిస్టియానిటీ పేరిట వియత్నాం ప్రజలను హత్యాకాండకు గురిచేస్తున్నదని ఆయన ఆరోపించారు.

వియత్నాంగ్ ప్రతిపుటనను అమెరికా ఎన్నటికి ఆణచివేయజాలదని ఆయన అన్నారు.

సింగపూర్ ప్రధానితో మాట్లాడుతూ, వియత్నాం ప్రజలు తమ భవిష్యత్తును ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా నిర్ణయించుకొనగలరని ఆశిస్తున్నామని అన్నారు.

వెక్కికోసటిలో వంతెన కూలి 60 మంది మృతి

మెక్సికోసిటీ, డిసెంబర్ 8— మొన్న ఇక్కడ ఒక వంతెన కూలిపోయిన పలితంగా 60 మంది కార్మికులు మృతి చెందారు. ఆ వంతెన రెండుగా కూలిపోయిన పలితంగా కూలిన బురద, కాంక్రీటులో కూరుకొనిపోయారు.

వంతెనపై వున్న 12 మంది, వంతెన క్రింద వున్న 48 మంది మరణించారు. అయితే ఖచ్చితంగా ఎంతమంది మరణించినది వెంటనే తెలియరాలేదు.

ఈ సందర్భంలో పలుగురి ప్రాణాలను రక్షించ

రేపల్లె సమితిలో రోడ్ల అభివృద్ధికి కృషి

బడ్జెట్టులో రు. 177 వేలు మంజూరు

మునిసిపాలిటీలో ప్రజారోగ్యంకోసం రు. 144 వేలు కూడా కేటాయింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) రేపల్లె, డిసెంబరు 8—

రేపల్లె పంచాయతీ సమితిలో రోడ్ల అభివృద్ధి, నిర్మాణాలకై 1968-69 సంవత్సరం బడ్జెట్టులో రు. 1,77,637 బా మంజూరు చేశారు.

పంచాయతీ సమితి స్టాండింగ్ కమిటీ వారు ప్రెసిడెంటు శ్రీ దేశిరెడ్డి సుబ్బారావు అధ్యక్షతన సమావేశమయి ఎజెండా ప్రకారం క్రింద పద్దులకు ఆమోదించారు:

వ్యవసాయానికి రు 1,370 బా, ఆరోగ్యం కోసం రు. 4,500 బా, పశువుల వైద్యం తరణకు రెండు వేలు, శ్రీ సంజీవయ్యకు రు. 1,080 బా.

సమితి ప్రాంతంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను విద్యాసంవత్సరం మధ్యలో ఎట్టి పరిస్థితులలోను బదిలీచేయరాదని కూడా వారు తీర్మానించి ఆదర్శప్రాయులయారు.

మునిసిపల్ బడ్జెట్టు

రేపల్లె, డిసెంబరు 8— మొన్న పట్టణ మునిసిపాలిటీ సభలు చైర్మన్ డాక్టరు మైనేని కోటయ్య అధ్యక్షతన సమావేశమై 1968-69 సంవత్సరపు బడ్జెట్టును ఏకగ్రీవంగా ఆమోదించారు.

ప్రాథమిక విద్యకు రు 2,02,420 బా, ప్రజారోగ్యానికి రు 1,43,132 బా పబ్లిక్ లైబ్రరీకు రు. 37,780 బా గోపురపు నిర్మాణానికి రు. 70 వేలు కేటాయించారు.

మునిసిపాలిటీ ఆదాయం వృద్ధి చేయడానికి తగిన పథకాలు ఇవ్వండంకై మునిసిపలిటీ సభ్యుల నుండి ఈ కింది కార్యవర్గం భారీని ఎన్నుకున్నారు:

డాక్టరు మైనేని కోటారామయ్య, డాక్టరు కోటయ్యలనాయుడు, ప్రియుకులు కొరపాటి రామమోహనరావు, అంగాలు భగవంతరావు, పెలగోట దయమయ్య.

రాజకీయాలకు అతీతంగా విద్యాసంస్థలు

బ్రాహ్మణకొట్కూరు సభలో శ్రీ ఎం. సుబ్బారెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, డిసెంబరు 8 — "రాజకీయ దేశాలు సాయుధ సంఘర్షణలో కొట్టుకుంటూ చూస్తున్నారే, అవి వస్తున్నాయి. విద్యార్థులు దాగుడుమూతలు" అని జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ ఎం. సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు.

బ్రాహ్మణకొట్కూరు ప్రభుత్వ హైస్కూలులో ఎమకు ఇచ్చిన 66 వ వార్షికోత్సవం సభలో అధ్యక్షత వహించారు. కర్నూలు ఉపాధ్యాయ శిక్షణ కళాశాల అధ్యక్షులు శ్రీ ఆర్. వి. శేషయ్య సభకు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా శ్రీ [illegible] శివయ్య శాస్త్రి [illegible] రాయల పారిజాతమ్మగారు [illegible] స్వరూపం కాని తమ్మాన్ కోసం విద్యార్థులను పెడదారిపట్టించకుండా, క్రమశిక్షణతో విద్యార్థులు విద్య నేర్చుకుంటే అవి పరిపాలనలోగా చేయవలసిన కార్యాలు ఎంతో ఉన్నాయి. రాజకీయ దేశాభిప్రాయాలు పెద్దలకు వుంటే వుండవచ్చుగాక. విద్యా సంస్థలలో మాత్రం తమకున్నవి ఎదవుల ద్వారా దుర్వినియోగపడకుండా దూరాలి" అని శ్రీ ఎం. సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు.

హెడ్మాస్టరు శ్రీ ఎస్. వి. నరసింహప్రసాద్ తొలుత స్వాగతం పలికారు. శ్రీ బండ్లాల నాగయ్యశాస్త్రి "సంస్కృతి-సాహిత్యం" గురించి ప్రసంగించారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎస్ ఎం.వి. అవధాని, శ్రీ ఎం. ఎల్. ఎన్. శర్మ మాట్లాడారు. నందికొట్కూరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ బి. నాగిరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

ప్రముఖులు కొట్కూరులో పిల్లల పరిషత్తు హెచ్చార్లు పేరిట బాలోత్సవం జిల్లా కలెక్టరు శ్రీ కె. కె. రావు అధ్యక్షతన జరిగినది. హెడ్మాస్టరు శ్రీ ఎస్. వి. నరసింహం స్వాగతం చెప్పారు. వారిక వివేచనకు సమర్పించారు. బాగోరి స్మారక పేర ఉన్నత పాఠశాలయం కార్యదర్శి శ్రీ పి. జనార్దన్ రెడ్డి వారికి జ్ఞాపికను సమర్పించారు.

శ్రీయుతులు ఎం. తిమ్మారెడ్డి, బండ్లాల సాంబయ్యశాస్త్రి, పదూరు మల్లారెడ్డి, తదితరులు మాట్లాడారు. జిల్లాసమితి ఇవ కార్యదర్శి శ్రీ పి. రామచంద్రప్పకై ప్రసంగాలను సంగ్రహించారు.

బేలంచర్లలో స్వామి

రథోత్సవం ప్రసంగం

కర్నూలు, డిసెంబరు 8— స్థానిక దయానంద కర్నూలు జిల్లా బేలంచర్లలో సమితి టూరింగ్ గత నెల 26 వ తేదీ మంచి శుభదినం. శ్రీ రామకృష్ణపరమహంస జన్మదినం సందర్భంగా ఉత్సవ కార్యక్రమాలు జరిగాయి. రథోత్సవం జరిగింది. పోలీసులు [illegible] స్వామి దయానంద శతకం. ఆహా! విద్యలు, బుగ్గి రామేశ్వరం అలయాలను సందర్శించి వచ్చారు. 'సాధన' కళిత కేంద్రాన్ని కూడా ఏర్పాటుచేశారు.

టెక్కలి ప్రాంతంలో సహాయక కార్యక్రమాలు

చీఫ్ ఇంజినీరుకు విజ్ఞప్తి

టెక్కలి, డిసెంబరు 8— టెక్కలి డివిజన్ కృషికార్ సేన ఆధ్యక్షులు శ్రీ వి. ఎం. రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ పతారు లోక నాథం రావు ప్రభుత్వం చిన్నతరహా నీటి పారుదల చీఫ్ ఇంజినీరు శ్రీ వి. ఎన్. రెడ్డి ఇటీవల మెమొరాండాన్ని సమర్పించారు.

జె. ఆర్. పేట కొట్టావూ అనకట్ట, బూరగం అనికట్ట భూములకు గండిమ్మ గెడ్డపై లిఫ్టిస్కీంలు అనికట్టు, అమలకుడియా అనకట్ట రేగులపాడు గెడ్డపై బలరామ వాయిడు డాము, పన్నావీపేట వద్ద మీ పురం డామ్ గూడెం గ్రామంవద్ద మాలపేటగెడ్డ డామ్ తిల మామిడి ధర్మనిలచరం, గొపీ శ్రీపురం గ్రామాలగుండా జయకృష్ణ పురంకు అడవి చెరువు రిజర్వాయరు టాంకులను అభివృద్ధి మరమ్మతులు చేయవలసిందిగా కోరారు. టెక్కలి తాలూకాలో వుయిటీ తగినంత మంచినీరు లేకపోవడం, పద్మనాభ సాగరం, పిడి పారుదలకు పాలిపట్నం తాలూకాలో అనరిమీ పాగరం, రంగనాథ సాగరం లకు మ్యూనిసిపలిటీ నుండి ఏర్పాటు చేసి, లభ్యపర్చమని విజయమించవలసిందిగా కూడా వారు కోరారు. టెక్కలి రెవిన్యూడివిజన్ తొలి దుర్గిక గ్రామాలన్నిటిలో చిన్నతరహా నీటిపారుదల వనరులన్నిటికి మరమ్మతులను ప్రారంభించాలనికూడా వారు విజ్ఞప్తిచేశారు.

ప్రస్తుత్యం సాధ్యమయినంతమేరకు అభివృద్ధి కార్యక్రమాలను తొలి పాగించుకుంటుందని చీఫ్ ఇంజినీరు హామీ ఇచ్చారు.

మధ్య సర్కార్ పటభద్రుల సమావేశం

కాకినాడ, డిసెంబరు 8— సెంట్రల్ సర్కార్ పట్టభద్రుల సమావేశపర్గం నుండి ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులకు పోటీ చేసే వ్యక్తిగా శ్రీ పి.హెచ్. పి. భద్రరావు ప్రతికా ప్రకటనలో ఇటీవల పేర్కొన్నారు.

పారిశ్రామిక ఇంజినీరింగ్‌లో డిప్లొమా పొందిన [illegible] శ్రీ వీరభద్రరావు ఇటీవల అమెరికా నుండి తిరిగివచ్చారు.

టీచర్లకు జీతాలన్ బిట్వాడాలో జాప్యం

ఉపాధ్యాయ పరిషత్తు ఆగ్రహానికి జరు విమర్శ

కడప, డిసెంబరు 8— ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ పరిషత్తు రాయలసీమ జోన్ అగ్రనాయకులు శ్రీ పి. భుజంగరావు ఈ కింది విధంగా ప్రకటించారు:

"ఆంధ్రప్రదేశ్ పెన్షన్ పథకం అమలు సమితులలో ఉపాధ్యాయుల జీతాలు నాలుగు నెలలుగా అందడంలేదు.

మి. డి. ఓ. లు సరయిన లెక్కలు పంపలేదని, డి. ఇ. ఓ. లు గ్రాంట్లు రిలీజు చేయలేదని మి. డి. ఓ. లు డైరెక్టరు మంచి అలాటి మేటు రాలేదని, జిల్లా పరిషత్ శాఖాధికారులు సంవత్సరం ఆరోపణలతో కాలం గడుపుతున్నారు. ఇలా నెలల తరబడి జీతాలు లేకుండా ఉపాధ్యాయులను ప్రతీకమంచే అది ఎంత హృదయ విదారకమో ఒకసారి మానవతా దృష్టితో అయినా ఆలోచించకూడదా?

ఏ నెలకు ఆ నెల వచ్చే జీతాలే దాతృయమయినవిగా అనుభవించే ఉపాధ్యాయులకు ప్రతినెలా జీతాలు సక్రమంగా అందకపోతే వారి కర్తవ్యాన్ని ఎలా నిర్వహించగలరు? విద్యాశాఖాధికారులు అక్కడ చేసుకొని విధిని సమయంలో గాంట్లు పడకపోతే, ప్రతినెలా అయిదవ తేదీలోగా ఉపాధ్యాయులకు జీతాలు బట్వాడా చేయడానికి ప్రభుత్వం, పంచాయతీశాఖ, విద్యాశాఖాధికారులు అవసరమైన ఏర్పాటుతీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము."

కలూరులో ప్రదర్శనలు

కల్లూరు, డిసెంబరు 8 రాష్ట్రోపాధ్యాయ సంఘం అమ్మంబేలూరు మండల శాఖ ఆధ్వర్యాన సమితిలోని ఉపాధ్యాయులు చేతనాలను పరిష్కరించమని రెండవ రోజు పాయంత్రం సమితి కార్యాలయం ఎదుట ఎదుర్సు జరిపారు. సమితి శాఖ అధ్యక్షులు శ్రీ బొడ్డా సత్యనారాయణ, జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ పి. లక్ష్మీనారాయణ మాట్లాడారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. రాష్ట్ర సంఘం కార్యదర్శి శ్రీ పి. రామబ్రహ్మం ప్రసంగిస్తారు. శ్రీ ఆర్. వి. కృష్ణమూర్తి కృతజ్ఞతలు తెలియజేశారు.

"నెహ్రూ నాటకోత్సవాలు

నెల్లూరు, డిసెంబరు 8 — నెల్లూరు పబ్లిక్ లిటిక్ అకాడమీ "నెహ్రూ" ఆధ్వర్యాన మద్రాసు కృష్ణగానసభలో నాటకాలు, నాటికలు. పేరు బహుమతి అభినయపోటీలను ఈ నెల 31 నుండి వచ్చేనెల అయిదవ తేదీ వరకు జరపడానికి నిర్ణయించారు. "నటసమ్రాట్" శ్రీ అక్కినేని నాగేశ్వరరావు పిటికి ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీ పి. వి. రంగారావు అధ్యక్షత వహిస్తారు. బహుమతి ప్రదానోత్సవం సభకు శ్రీ అదుని సుబ్బారావు అధ్యక్షత వహిస్తారు. ప్రముఖ తులనిధి నటి శ్రీమతి జమునా రమణారావు బహుమతి ప్రదానం చేస్తారు.

జనసంబంధిత

నెల్లూరు, డిసెంబరు 8— జిల్లా జనసంబంధ అధికారిగా శ్రీ ఎం. రంగారెడ్డిను నియమించారు. అయిన బాలుగవ తేదీన బాధ్యతలు తీసుకొన్నారు.



విజయవాడ మాంటిస్సోరి విద్యాలయాన్ని దేశముఖ్ దంపతులు సందర్శించినప్పటి ఫొటో

కాళహస్తికి నలుగురు రాష్ట్ర మంత్రుల రాక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాళహస్తి, డిసెంబరు 8— రాష్ట్ర దేవాదాయశాఖమంత్రి ఆర్. రామలింగారెడ్డి, మునిసిపల్ శాఖమంత్రి శ్రీ ఎన్. చెంచు రామానాయుడు, రెవిన్యూ శాఖమంత్రి శ్రీ వి. వి. రాజు, ప్రణాళిక శాఖ మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి ఇక్కడకు విచ్చేసి అలయ ప్రాంగణంలో మంత్రులకు కానుకలు శ్రీ వి. జి. సుబ్బారెడ్డి, మునిసిపల్ అధ్యక్షులు పి. ఆర్. మాధవరావు, శ్రీ కె. సి. రామిరెడ్డి, శ్రీ పి. నాగిరెడ్డి, శ్రీ ఎస్ ఎం కె. పరకరామ గురుకులిపాల్ సత్కరించి, పూలమాలాలంకృతులను చేశారు. శ్రీ నటరాజ రంగనటలంలో మంత్రి శ్రీ వి. వి. రాజు అధ్యక్షతన బహిరంగసభ జరిగినది.

శ్రీ మాధవరావు పన్నాస వర్తకులు నలుగురు మంత్రులకు వేరువేరుగా పనిచేస్తూ, కాళహస్తి వర్తక ప్రముఖుల దృష్టాన్ని యాత్రా కేంద్రం కనుక, మంచి పిటి వసతికొన్ని అందజేయవలసిందిగా విజ్ఞప్తిచేశారు. కాలేజి భవనస్థలం ఏర్పాటు చేయడానికి, విద్యార్థులకు చదువు సమకూర్చమని కోరారు. శ్రీ పరకరామ గురుకుల్ శ్రీ కాళహస్తి క్షేత్ర మహత్మ్యం తెలియచేశారు.

అధ్యక్షులు సభను ప్రారంభిస్తూ, దేశం శాంతి, సంస్కృతి, అభివృద్ధిలో విభిన్న రంగాలలో వేగవేగంగా పునర్నిర్మితమవుతూ ముందడుగు వేయడానికి గత ఎన్నికలే మార్గదర్శకం అన్నారు.

శ్రీ రామలింగారెడ్డి చిత్తూరు జిల్లాకలెక్టరు శ్రీ పి. నీలకంఠ అగ్రహారం రచించిన "శ్రీ కాళహస్తీశ్వరాలయం" గ్రంథాన్ని ఆవిష్కరించారు.

శ్రీ చెంచు రామానాయుడు వివరిస్తూ జిల్లాకలెక్టరు శ్రీ పి. నీలకంఠ అగ్రహారం రచించిన "శ్రీ కాళహస్తీశ్వరాలయం" గ్రంథాన్ని ఆవిష్కరించారు.

శ్రీ చెంచు రామానాయుడు వివరిస్తూ జిల్లాకి సమగ్రమైన చెబుతూ, కాళహస్తి పట్టణ మంచినీటి పథకానికి ప్రతిపాదించిన దని, ఇప్పటికే 80 వేల రూపాయలను అప్పు పెట్టినదని, ప్రతిపాదనకి నిధులు లేకపోయినప్పటికి, లైన్ మెయిన్సు వేయడానికి పర్మిషన్ అప్పగించుకుని అయినా పని కొనసాగించగలమని హామీనిచ్చారు.

ప్రసంగంలో మునిసిపల్ వ్యవహారాలు మంత్రి మునిసిపల్ పైప్ లైనన్ కు మునిసిపల్ ఉద్యోగుల వసతి గృహానికి శ్రీ రామలింగారాజు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ కాళహస్తీశ్వరాలయ అనీసు భవనానికి శ్రీ రామలింగారాజు, నిత్యాన్నదాన భవనానికి శ్రీ చెంచు రామానాయుడు శంకుస్థాపన చేశారు.

కడప పురపాలక సంఘం

ప్రతిపక్ష నాయకులుగా శ్రీ ఎ. ఎస్. రాధాకృష్ణ ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప డిసెంబర్ 7— కడప పురపాలక సంఘంలో వార్డు సభ్యులకి జరిగిన 14 మంది కౌన్సిలర్లు ఇటీవల శ్రీ జమాలీ ఖాన్ ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి హాజరై పరిపక్వ ప్రతిపక్షంగా ఏర్పాటు చేసుకున్నారు.

ఈ సమావేశానికి కాసనసభ్యులు పురపాలకసంఘం మాజీ చైర్మన్ శ్రీ హాజి మహమ్మద్ రహిమతుల్లా అధ్యక్షత వహించారు.

సమావేశమయిన 14 మంది కౌన్సిలర్లు కడప పురపాలకసంఘంలో ప్రతిపక్షంగా వుండాలని తీర్మానించారు.

ప్రతిపక్ష నాయకులుగా శ్రీ ఎ. ఎస్. రాధాకృష్ణను, ఉపనాయకులుగా శ్రీ ఎస్. నబీ సాహెబ్ కార్యదర్శిగా శ్రీ ఎస్. కుతుబుద్దీన్ను సంయుక్త కార్యదర్శిగా శ్రీ జమాలీ ఖానీను వారు ఎన్నుకున్నారు.

వీరందరిగా శ్రీ అజీజుద్దీన్ నవాజ్ ఖాన్ పర్యవేక్షకులు చేపట్టి టిడిపి వ్యవహారాలు శ్రీ ఎస్. ఎ. జబ్బారీను కోశాధికారిగాను ఎన్నుకున్నారు. శ్రీ ఎస్. ఎం. బక్కాడను ప్రతిపక్ష పార్టీకి పోషకులుగా వారు నియమించారు. అందరు ప్రతిపక్షంగా గుర్తించాలని ఈ విషయాన్ని జిల్లా కలెక్టరుకు మునిసిపల్ ఎన్నికల స్టేషన్ డైరెక్టరు తెలియచేయాలని మునిసిపల్ చైర్మన్‌ను కోరుతూ వారు తీర్మానించారు.

ధనపురం పాఠశాలకు భూమి

శ్రీ హనుమంతప్పచే నాలుగున్నర ఎకరాలు దానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హిందూపురం, డిసెంబరు 8— పరిగి పిర్కాకు చెందిన ధనపురంలో ఇటీవల అప్పర్ ప్రైమరీ పాఠశాలను కానసనపల్లి శ్రీ కె. అంజనరెడ్డి శంకుస్థాపన కావించారు.

పరిగి ప్రముఖులు శ్రీ ఏ రామమల్లయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో పాఠశాల భవనానికై నాలుగున్నర ఎకరాల భూమిని ఉదారంగా దానంచేసిన దాత శ్రీ కె. హనుమంతప్ప దాతృత్వాన్ని ప్రశంసిస్తూ శ్రీయుతులు డాక్టరు టి. బసవరాజ్, కె. ఎస్. సూర్యనారాయణరావు, కె. రామకృష్ణ, ఎం. వెంకటరామిరెడ్డి, ఎస్. వెంకటయ్య, శ్రీనాథ్, పాఠశాల వైస్ చైర్మన్ శ్రీ శేషగిరిరావార్య ప్రసంగించారు.

పాఠశాల కమిటీవారు దాతను పూలమాలలతో సన్మానించారు.

పరిగి లైవ్‌స్టాక్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. జానకినాథ్ పాఠశాల భవన నిర్మాణానికి రు 116బా తమ విరాళం ప్రకటించారు.

పాఠశాల కమిటీ అధ్యక్షులు శ్రీ వెంకట్రాయుడు సభకు వందన సమర్పణం కావించారు.

విక్టోరియా నాటకశాల

నరసరావుపేటలో దాని పునరుద్ధరణకై సూచన

నరసరావుపేట, డిసెంబరు 8— గుంటూరు జిల్లా నరసరావుపేట మంచి శ్రీ ఎనుపులేటి రామకోటయ్య ఈ కింది సూచన చేశారు:

"నరసరావుపేటలో విక్టోరియా నాటకశాల 1908లో నిర్మించారు. అమిందారు శ్రీ నరసింహారావు బహాదూర్ బిరుదాన్యం కారణంగా స్థానిక నటులు స్థలం మంజూరు చేయించుకుని వ్యయంకృషితో హాలు నిర్మించుకొని 1922లో డ్రామటిక్ సొసైటి రిజిస్టరు చేయించుకోవడం జరిగింది. ఇందులో అనేక కౌతుక, చారిత్రాత్మక నాటకాలను ప్రదర్శించేవారు.

"1936లో సంభవించిన గాలివాన కారణంగా ఈ హాలు శిథిలమైనప్పటికి పురజనుల ప్రోత్సాహంవలన 1938 వరకు నాటక ప్రదర్శనలకు మాత్రం అడ్డంకి లేకుండా వుండేది. కళాభిమానం వున్న పురజనులలో కొందరిని నాటకశాలనిర్వాహక కమిటి సభ్యులుగా ఎన్నుకొని స్థానిక నటి నటులు ప్రదర్శనలిస్తూ వుండేవారు.

"గత 11 సంవత్సరాలనుంచి పాఠకవర్గం గారి ఆధీనంలోనున్న నాటకశాల మరింత క్షీణదశకు వచ్చినది. ఇటీవల శ్రీ చెట్లం కొండ మెమోరియల్ ట్రస్టుకి అప్పగించాలని నాటకం ప్రదర్శించి ఆదు వందల రూపాయలు పోగుచేసి హాలు పునరుద్ధరణను ప్రారంభించారు.

"నేడు రాష్ట్రంలో నాటక శాలలు దాదాపు తక్కువ. వున్న నాటకశాలను వ్యవస్థితంగా పునరుద్ధరించుకోవడం అవసరం. స్థానిక నటి నటులు జాతీయ కళాభివృద్ధికి సంబంధించిన ఈ విషయాన్ని పరిశీలించి, ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి నాటకశాల పునరుద్ధరణకు దోహదపడగలరని ఆశిస్తున్నాను."

కాకినాడలో పెయింటర్లు కులాల ఉద్యోగుల సంక్షేమ సంఘం

కాకినాడ, డిసెంబరు 8— శ్రీ ఎస్. టి. జానానందం అధ్యక్షతన పెయింటర్లు కులాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఇటీవల ఇక్కడ ఏర్పాటయింది.

ఉపాధ్యక్షులుగా శ్రీ ఎం. శేషరావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ విజయకుమార్, సంయుక్త కార్యదర్శిగా శ్రీ వై. రామేశ్వరరావు, కోశాధికారిగా శ్రీ జి. ఎస్. ఎస్. త్రినేత్రం ఎన్నికయ్యారు.

అనకాపల్లి బాలానంద సంఘం కార్యవర్గం ఎన్నిక

అనకాపల్లి, డిసెంబరు 8— స్థానిక రామా బాలానంద సంఘం సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. నూతన సంవత్సరానికి ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు: అధ్యక్షులు: శ్రీ పుష్పల శ్రీరామమూర్తి, ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. హెచ్. శర్మ, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. శర్మ, సహాయకార్యదర్శులు: శ్రీ జి. సుబ్బారావు, కోశాధికారి: శ్రీ చోడవాడి సూర్యనారాయణ సభ్యులు: సర్వశ్రీ కె. రామనాయుడు, వి. సత్యవేశ్వరరావు, జి. వి. రమణయ్యబాబు, ఏ. హెచ్. కోటేశ్వరరావు, పి. శివభూషణం, జె. మోహనరావు.

సభలు-సమావేశాలు

పండిత పరిషత్తు

చీరాల, డిసెంబరు 7— మంగళజిల్లా జనగాం తాలూకా చీరాల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ భగవద్గీత 16 వ జయంత్యుత్సవం. శ్రీ సిద్ధాన్తేశ్వర వేదాంత పండిత పరిషత్తు ఎదవ సమావేశం 11 నుండి 13 వ తేదీ వరకు జరుగుతాయి.

సన్మానం

రజ్జూడు, డిసెంబరు 7— స్థానిక శ్రీరామ పేటా మందిరంలో పదవ తేదీ ఉదయం తొమ్మిదిగంటలకు జిల్లా హిందీ ప్రచారక మండలి ఆధ్వర్యాన శ్రీ మంగళ శంకర రాజుకు సన్మానం జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ పి. గోపాలరెడ్డి తెలిపారు.

ఆకాశవాణి

ఆదివారం, డిసెంబర్ 10

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం. 6.10 భక్తిరంజని. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సూక్తిముక్తావళి. 6.50 బజారు ధరలు. 6.55 చిరాయువు సంగీతం. 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత కళిణి. 7.30 అమరవాణి. 8.00 ఆంగ్లంలో వార్తలు. 8.30 బొమ్మరిల్లు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 రంగవల్లి. 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.50 తెలుగులో వార్తలు. 2.00 మీరాబాయి నాటిక. సా॥ 6.30 స్థానిక ప్రకటనలు. 6.35 పాలిబాహన. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాతీయం 6.15 వాద్యబృందం. 6.25 ప్రకటనలు. 6.30 ఎంటనీ మలు. 7.00 తెలుగులో వార్తలు. 7.15 రూపకం. 7.30 పదవపలోడిని పంచస్వాపూరణం. 7.40 మన సంస్కృతి ప్రవచన. 7.50 చిత్రతరంగిణి. ఎర్లీ సంగీతం. 8.30 గాత్రం. 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.10 ఢిల్లీనుంచి రిలే. 10.35 జనగణమన. ప్రసారసమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని. 6.10 భక్తిరంజని. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సూక్తిముక్తావళి. 6.50 వాద్యగోష్ఠి. 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత కళిణి. 7.30 అమరవాణి. 7.40 సుగంధసంగీత. 8.00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 రంగవల్లి. 1.30 ఆంగ్లంలో వార్తలు 1.40 చిత్రసీమ. 1.50 తెలుగులో వార్తలు. 2.00 లలితసంగీతం. 2.10 బాల వినోదం. 3.00 నాటిక. సా॥ 6.30 స్థానిక ప్రకటనలు. 6.35 విజయవాణి వలె. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు. 6.20 ముఖ్య ప్రకటనలు. పరాణపగీతం 6.30 వ్యావసాయిక విషయాలు. 7.00 తెలుగులో వార్తలు. 7.15 పెలుగులు. 7.30 సమస్యాపూరణం. 7.55 విరామ సంగీతం. 8.10 విరామ సంగీతం. 8.15 ఈ మాసపు పాట. 8.20 చిత్రసీమ. 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 ఢిల్లీనుంచి రిలే. 11.00 ఆంగ్లంలో వార్తలు. 11.10 వాతావరణ సూచన. జనగణమన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

283 మీ (1060 కిలోహెర్జ్)

మ॥ 2.00 చిత్రమాలిక. 2.20 సుగంధ సంగీతం. 2.30 బచ్చా కేటయి. సా॥ 10.00 జనగణమన. ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం. 6.10 బజారు ధరలు. 6.55 వాద్యసంగీతం. 7.30 చిత్రగానం. 10.30 మధురగీతం 10.55 ఆంగ్లంలో వార్తలు మ॥ 12.30 సూర్యకాంతి. 1.30 వాద్యగోష్ఠి. 1.45 చిత్రగానం. 3.00 శ్రోతలు కోరిన పాటలు. సా॥ 6.15 స్థానిక ప్రకటనలు. 6.30 ప్రసంగం. 6.45 చిత్రగానం. 7.30 వ్యవసాయదారులకు. 8.45 రేడియో న్యూస్‌రీల్. 9.00 ఆంగ్లంలో వార్తలు. 10.30 చిత్రగానం 11.30 జనగణమన. ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

211.3 మీ (1420 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 మద్రాసు ఎ వలె. 8.55 విరామ సంగీతం. 7.10 తెలుగులో వార్తలు. 7.15 ఆంధ్రగీతం. 7.30 మద్రాసు ఎ వలె. 8.00 ఆంగ్లంలో వార్తలు. 8.45 అభినందన. 9.30 కారంగం. 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.50 తెలుగులో వార్తలు. 2.00 వార్తలు. సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు. 7.00 తెలుగులో వార్తలు. 7.30 గీతమాలిక. 8.15 గాత్రం. 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 ఢిల్లీనుంచి రిలే. 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.35 వాతావరణ సూచన. జనగణమన. ప్రసార సమాప్తి.

కడప పురపాలక సంఘం

ప్రతిపక్ష నాయకులుగా శ్రీ ఎ. ఎస్. రాధాకృష్ణ ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప డిసెంబర్ 7— కడప పురపాలక సంఘంలో వార్డు సభ్యులకి జరిగిన 14 మంది కౌన్సిలర్లు ఇటీవల శ్రీ జమాలీ ఖాన్ ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి హాజరై పరిపక్వ ప్రతిపక్షంగా ఏర్పాటు చేసుకున్నారు.

ఈ సమావేశానికి కాసనసభ్యులు పురపాలకసంఘం మాజీ చైర్మన్ శ్రీ హాజి మహమ్మద్ రహిమతుల్లా అధ్యక్షత వహించారు.

సమావేశమయిన 14 మంది కౌన్సిలర్లు కడప పురపాలకసంఘంలో ప్రతిపక్షంగా వుండాలని తీర్మానించారు.

ప్రతిపక్ష నాయకులుగా శ్రీ ఎ. ఎస్. రాధాకృష్ణను, ఉపనాయకులుగా శ్రీ ఎస్. నబీ సాహెబ్ కార్యదర్శిగా శ్రీ ఎస్. కుతుబుద్దీన్ను సంయుక్త కార్యదర్శిగా శ్రీ జమాలీ ఖానీను వారు ఎన్నుకున్నారు.

వీరందరిగా శ్రీ అజీజుద్దీన్ నవాజ్ ఖాన్ పర్యవేక్షకులు చేపట్టి టిడిపి వ్యవహారాలు శ్రీ ఎస్. ఎ. జబ్బారీను కోశాధికారిగాను ఎన్నుకున్నారు. శ్రీ ఎస్. ఎం. బక్కాడను ప్రతిపక్ష పార్టీకి పోషకులుగా వారు నియమించారు. అందరు ప్రతిపక్షంగా గుర్తించాలని ఈ విషయాన్ని జిల్లా కలెక్టరుకు మునిసిపల్ ఎన్నికల స్టేషన్ డైరెక్టరు తెలియచేయాలని మునిసిపల్ చైర్మన్‌ను కోరుతూ వారు తీర్మానించారు.

ప్రాథమిక విద్యావ్యాప్తికి మండపేట మున్సిపాలిటీ కృషి

బడ్జెట్టులో రు. 282 వేలు కేటాయింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) కాకినాడ, డిసెంబరు 8—

ప్రాథమిక విద్యావ్యాప్తికి అధిక ప్రాధాన్యమిస్తూ మండపేట మునిసిపల్ కౌన్సిల్ ఈమధ్యే తన బడ్జెట్టులో రు. 2,82,369 లను కేటాయించింది.

మండపేట పురపాలక సంఘం అధ్యక్షతన చెయిర్మన్ శ్రీ వేగుళ్ళ వీరరాజు అధ్యక్షతన ప్రత్యేకంగా సమావేశమై పురపాలక సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు ప్రవేశపెట్టిన 1967-68, 1968-69 సంవత్సరాల బడ్జెట్టులను ఆమోదించింది. 1967-68 సంవత్సరం ప్రారంభనిల్వ రు. 2,46,345 బా. మొత్తం ఆదాయం రు. 4,17,707 బా. వ్యయం రు. 5,25,604 బా. అంత్య నిల్వ రూ 1,38,548 బా.

వ్యయం వివరాలు: రోడ్ల నిర్వహణకు రు. 27,100 బా. రోడ్ల నిర్మాణానికి రు. 42,200 బా. మురుగునీటి పారుదలకు రు. 22,625 బా. మంచినీటి సరుపాయాలకు రు. 20 వేలు, ప్రాథమిక విద్యకు రు. 1,48,925 బా, విద్యుచ్ఛక్తి, కిరోసిన్ ఆయిల్ దీపాలకు రు. 21,052 బా. ప్రజారోగ్యానికి రు. 1,07,488 బా, ప్రభుత్వ పెట్టబడులకు అయిదు వేల రూపాయలు.

1968-69 సంవత్సరం ప్రారంభనిల్వ రు 1,38,548 బా మొత్తం ఆదాయం 4,21,010 బా. వ్యయం రు 4,88,788 బా అంత్యనిల్వ రు 75,770 బా.

వ్యయం వివరాలు: రోడ్ల నిర్వహణకు రు 20 వేలు, రోడ్ల నిర్మాణానిక

పీకింగ్‌తో నాగ విద్రోహుల సంబంధాలు

-జనరల్ కాయటో నిరసన

కోహిమా. డిసెంబర్ 8—

ఆయుధ సామగ్రికి, ఇతర విధాల సహాయానికి నాగ విద్రోహులకు మూడు నిస్సందేహంగా పీకింగ్‌తో సంబంధాలను పెటుకొనడాన్ని తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని నాగవిద్రోహ కలహాల వ్యవస్థలో సేనాధిపతి, రక్షణ మంత్రిగా పనిచేసిన జనరల్ కాయటో ఒక ఇంటర్వ్యూ లో తెలిపారు.

నాగవిద్రోహులలో సామాజికవర్గానికి చెందిన కాయటో ఉమధ్య నాగవిద్రోహ వర్గాల నుంచి పెద్ద మొత్తంలో ఆయుధ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఆయన వయస్సు 30 సంవత్సరాలు లుంటుంది. కాయటో అంతర్జాతీయంలో సుశిక్షితులయిన నాగ విద్రోహ వైదికులు చాలామంది వున్నారు. ఈమధ్య ఇక్కడ ముగిసిన నాగనాయకుల సదస్సులో కాయటో పాల్గొన్నారు.

నాగవిద్రోహ నాయకులలో కొంతకాలం క్రితం కాయటోకు పొరపాటులు వచ్చాయి. అప్పటినుంచి కాయటో ఎడిగా ఉంటున్నారు. నాగ సమస్యకు అన్ని వర్గాలకు సంతృప్తమైన పరిష్కారాన్ని సాధించాలని కాయటో వాంఛిస్తున్నారు. అందువల్లనే నాగ నాయకుల సదస్సులో పాల్గొన్నారు.

సదస్సులో ఉన్న నాగనాయకుడు పీకింగ్‌ను గురించి కాయటో అభిప్రాయాన్ని కోరగా, పీకింగ్ నాగభూమి రాజకీయాలలో పాల్గొనడాన్ని తామువ్యతిరేకిస్తున్నామన్నారు. పది సంవత్సరాల క్రితమే బ్రిటిష్ పౌరసత్వాన్ని స్వీకరించి లండన్‌లో పీకింగ్ నివాసాన్ని ఏర్పరచుకున్నాడని. ఇప్పుడు ఆయన నాగభూమి సమస్యలో కొత్తగా కల్పించుకొనడం తగదని కాయటో సూచించారు.

నాగనాయకుల సమావేశం సమాప్తం

కోహిమా డిసెంబర్ 8— గత రెండు రోజులుగా ఇక్కడ జరుగుతున్న నాగనాయకులతో సమావేశం నిన్నటితో సమాప్తమైంది. అజ్ఞాత నాగనాయకులతో సహా మళ్ళీ నాగనాయకుల సమావేశం త్వరలో జరపాలని ఈ సమావేశం నిర్ణయించింది.

నాగభూమి రాష్ట్రాన్ని ఏర్పరుకొనవలసి వస్తుందని చేసిన ఈ సమావేశానికి ఎనిమిది వర్గాలకు చెందిన 50 మంది నాగనాయకులు హాజరయ్యారు.

అజ్ఞాత నాగనాయకులు ఈ సమావేశాన్ని బహిష్కరించారు.

కాని అజ్ఞాత నాగప్రభుత్వం మాజీ సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ కయటో. మాజీ రక్షణ మంత్రి శ్రీ యొహిసేనూ సమావేశానికి హాజరయ్యారు. అజ్ఞాత నాగనాయకులు వీరిని వెళ్ళవద్దని ఆదేశించినప్పటికి వీరు ఆ ఆదేశాలను లెక్కచేయలేదు.

నాగభూమి సమస్యకు సంబంధించి అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కార మార్గాన్ని అన్వేషించడమే సమావేశం ముఖ్యోద్దేశమని తెలుస్తున్నది.

వసూలు చేసిన అనాయం పన్ను తిరిగి చెల్లింపు

రాజ్యసభలో ఉపప్రధాని వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 8— వసూలు చేసిన పన్నులను తిరిగిచెల్లించి వారికి చెల్లించవలసిన వందల్యాలలో ఏవరేతమైన లోపం జరిగిన వందల్యాలలో అటి అధికారులపై తగ్గ చర్యలు తీసుకొనగలనని ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయి నిన్న రాజ్యసభలో హామీనిచ్చారు.

అదాయం పన్ను చెల్లింపు నిబంధనలను ఉల్లంఘించినవారి ఆస్తులను అక్రమార్జితమైన కొనుగోలు చేయడం అధికారం ఆదాయపన్నుల శాఖకు ఇవ్వాలని శ్రీ ఎ. కె. సేనర్జీ చేసిన సూచనను కూడా ఆయన అంగీకరించారు అయితే ఇదుకు ప్రస్తుత చట్టాలను సవరించవలసి వుంటుందని శ్రీ దేశాయి అన్నారు.

ఇంతకు పూర్వం శ్రీ అర్జున్ అరోరా అడిగిన ప్రశ్నకు జవాబుగా వ్యక్తిగతంగా ఎదుర్కొన్నవికి 50లక్షల రూపాయలకు పైగా బహిర్గతమైన 32మంది జాబితాను సభవారికి సమర్పించారు.

వి. ఆర్. అండ్ సన్స్ సంస్థ వేటు లిమిటెడ్ కంపెనీ పేరును ఎందుచేత ఎక్కడించవలేదు అని అరోరా ప్రశ్నించారు.

జాబితా వ్యక్తులు సంబంధించిన వివరాలను తెలియజేశారని, వి ఆర్. అండ్ సన్స్ కంపెనీ 1960 నుంచి నష్టంలో వుందని అన్నారు. ఈ కంపెనీ 67 లక్షల రూపాయల మేరకు నష్టపోయి వుంది.

లక్నోలో 26 నుంచి బాలల మహాసభ

లక్నో, డిసెంబరు 8— అఖిలభారత బాలల మహాసభను ఇక్కడ 26 వ తేదీ నుంచి నిర్వహించనున్నారు. పెద్దలతో సమానంగా పిల్లలు గానిస్తున్నారు. మొత్తం 1500 నుంచి 1500 మంది బాలల ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొనగలరని తెలుస్తున్నది.

బాలలలో జాతీయ దృక్పథాన్ని ఏర్పరచడమే ఈ సమావేశం ముఖ్యోద్దేశ్యం. ప్రాథమిక విద్యా దశకుముందు విద్య ఏ విధంగా వుండాలి అన్న అంశంపైనను బాలల సంక్షేమ కార్యకర్తలకు శిక్షణ చేపట్టవలసిన అన్న గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు.

8.16 మధ్య వయస్కులగు బాలలను ఈ మహాసభకు ఎంపిక చేయనున్నారు. అన్ని విద్యా సంస్థలు సమావేశం కన్వీనర్ శ్రీ జగదీశ్ నారాయణ్ తివారీ తెలిపారు.

వార్సాలో ట్రామ్ ప్రమాదం: 14 మంది మృతి

వార్సా, డిసెంబర్ 8—ట్రామ్‌కారు బ్రేకులు తప్పిన దుర్ఘటనలో నిన్న ఇక్కడ 14 మంది మరణించారు. మరో 20 మంది గాయపడ్డారు.

హైదరాబాద్‌లో పతాక దినోత్సవం సందర్భంలో గవర్నర్ భానుప్రకాశ్ "పతాక దినోత్సవ నిధి"కి విరాళ మిచ్చినప్పటి చిత్రం

క్రీడాభిరామం

మెల్బోర్న్ క్రికెటు:

విక్టోరియా జట్టుచే 4 వికెట్లు నష్టానికి 331 పరుగులు

మెల్బోర్న్, డిసెంబర్ 8— ఇండియా పర్యటనలో నే డిక్కడ ప్రారంభమైన క్రికెట్ మ్యాచ్‌లో విక్టోరియా జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి నాలుగు వికెట్ల నష్టానికి 33 పరుగులు సాధించింది

ఈ మ్యాచ్ నాలుగు రోజులపాటు జరుగుతుంది.

నేటి ఆటలో ఇండియా జట్టు చేతికి దొరికిన బంతులను జాగ్రత్తపడటంతో ఆస్ట్రేలియా జట్టు విజృంభించడానికి దారి తీసింది.

బిల్ లారీని తొలికగానే అవుట్ చేసిన ఇండియన్లు బాటి కౌంటర్, రెడ్‌పాత్‌లను మొదటి గంటలోనే అవుట్ చేసి అవకాశాన్ని చేజేతులా జారదుకొన్నారు.

లెగ్‌స్లిప్ వద్ద రెడ్‌పాత్ కొట్టిన బంతిని నడకర్ణి వద్ద లేకపోవడంతో రెడ్‌పాత్ పరుగులు చేయడానికి అవకాశం కలిగింది.

అరు పరుగులు బ్యాట్‌పై బ్రతికిబయట పడిన రెడ్‌పాత్ 117 పరుగులు సాధించాడు.

అదేవిధంగా మొదటి స్లిప్ వద్ద అప్పటికే పట్టుకొనదు పరుగులు చేసిన కౌంటర్ బంతిని వాడేకర్ వద్దలేకపోవడంతో, కౌంటర్ 68 పరుగులు చేశాడు ఇది కూడా నులువుగా పట్టగలిగిన బంతే

ఇండియా జట్టు మూడు పరుగులకే లారీని అవుట్ చేయడంలో విజయం సాధించినా, మొత్తంమీద వారి ఫీల్డింగ్ అంతబాగా లేదు.

భోజన విరామ సమయానికి ఒక వికెట్టు నష్టానికి 100పరుగులు చేసిన విక్టోరియా జట్టు టీ సమయానికి మూడు వికెట్లకు 205 పరుగులు చేసింది.

అయితే, టీ తర్వాత మరింత విజృంభించి ఆట ముగిసేసరికి నాలుగు వికెట్ల నష్టానికి 331 పరుగులు సాధించారు.

రోవర్స్‌కప్ ఫుట్ బాల్:

రిజర్వు బ్యాంకిపై మోహన్ బాగన్ గెలుపు

బొంబాయి, డిసెంబర్ 8—రోవర్స్ కప్ ఫుట్‌బాల్ పోటీలో రిజర్వు బ్యాంకుపై మోహన్ బాగన్ మరో రెండు గోల్స్ ఆధిక్యతతో వున్నది.

నిన్న రిజర్వుబ్యాంకితో జరిగిన పోటీలో మోహన్ బాగన్ 2.0 గోల్స్ తేడాతో గెలుపొందింది.

నేడు ఆట జరగదు. రేపు శనివారం నాడు తూర్పు బెంగాల్ జట్టు, లీడర్స్ క్లబ్ (జలంధర్)కు మొదటి సెమీ ఫైనల్ పోటీ వుంటుంది.

రష్యన్ ఫుట్‌బాల్ జట్టు మద్రాసు రాక

మద్రాసు, డిసెంబర్ 8—23 మంది సభ్యులు గల రష్యన్ ఫుట్‌బాల్ జట్టు కొలంబో నుంచి నిన్న ఉదయం ఇక్కడకు వచ్చింది.

వీరు ఈ నెలాఖరులోగా స్వదేశం వెళ్ళడానికి ముందు ఇండియాలో అరు పోటీలలో పాల్గొంటారు.

రేపు ఇక్కడ పదర్న్ ఎలెవెన్‌తో జరిగే పోటీతో రష్యన్లు తమ పర్యటన ప్రారంభిస్తారు.

ఇక్కడనుంచి వీరు భువనేశ్వర్, జబల్‌పూర్, బొంబాయి, జలంధర్, ఢిల్లీలలో కూడా పోటీలలో పాల్గొంటారు.

రిజర్వు బ్యాంకిపై మోహన్ బాగన్ గెలుపు

బొంబాయి, డిసెంబర్ 8—రోవర్స్ కప్ ఫుట్‌బాల్ పోటీలో రిజర్వు బ్యాంకుపై మోహన్ బాగన్ మరో రెండు గోల్స్ ఆధిక్యతతో వున్నది.

నిన్న రిజర్వుబ్యాంకితో జరిగిన పోటీలో మోహన్ బాగన్ 2.0 గోల్స్ తేడాతో గెలుపొందింది.

నేడు ఆట జరగదు. రేపు శనివారం నాడు తూర్పు బెంగాల్ జట్టు, లీడర్స్ క్లబ్ (జలంధర్)కు మొదటి సెమీ ఫైనల్ పోటీ వుంటుంది.

గుంటూరు టౌన్ టెన్నిస్ లీగ్ టోర్నమెంట్స్

పురుషుల సింగిల్స్‌లో శ్రీ గోపాలరావు విజయం

గుంటూరు డిసెంబరు 8— గుంటూరు పట్టణం టెన్నిస్ లీగ్ టోర్నమెంట్స్ ఇటీవల ఇక్కడ శ్రీ బ్రహ్మానందరెడ్డి స్టేడియం గ్రౌండ్స్‌లో జరిగాయి.

జిల్లా జడ్జి శ్రీ మధుసూదనరావు బహుమతులను పంచారు. జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి శ్రీ జి. కుమారస్వామి అతిథులకు స్వాగతం చెప్పారు.

పురుషుల సింగిల్స్: విన్నర్స్: గోపాలరావు, రన్నర్స్: రామకృష్ణ.

పురుషుల డబుల్స్: విన్నర్స్: రామకృష్ణ, సత్యనారాయణ, రన్నర్స్: రమణమూర్తి, సూర్యారావు.

స్త్రీల సింగిల్స్: విన్నర్స్: రాజకుమారి, శ్రీమతి శేషయ్య, రన్నర్స్: శ్రీమతి జె. వర్మలారెడ్డి, కుమారి శోభ.

మిక్సడ్ డబుల్స్: విన్నర్స్: శ్రీమతి డాక్టర్ సూర్యారావు, రన్నర్స్: సుదర్శనరావు, కుమారి శోభ

బాయిస్ సింగిల్స్: విన్నర్స్: సుమంత్ కుమార్, రన్నర్స్: కేతల్

బాయిస్ సింగిల్స్ (15 సంవత్సరాలలోపు) విన్నర్: విర్నర్, రన్నర్: గిరిధరప్రసాద్

తూర్పు గోదావరి జిల్లా ఆటల పోటీలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, డిసెంబరు 8— తూర్పుగోదావరి జిల్లా క్రీడామండలి 1967-68 వ సంవత్సరం ఆటల పోటీలను నిర్వహించడానికి నిశ్చయించింది.

పురుషులకు హాకీ, ఫుట్‌బాల్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, బాల్‌బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, క్రికెట్, టెథర్‌బాల్ ఆడడం, ఉత్తమ శరీరసౌష్ఠవంపోటీలు మున్నగు వాటిని నిర్వహిస్తారు.

నవంబరు ఒకటవ తేదీనాటికి 18 సంవత్సరాలలోపు బాలురకు వాలీబాల్, బాస్కెట్‌బాల్, బాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, మున్నగువాటిని నిర్వహిస్తారు.

బాలికలకు బాల్‌బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్, టెన్నికొయిట్, త్రో బాల్, టేబుల్ టెన్నిస్ మున్నగు వాటిని నిర్వహిస్తారు, ఈ పోటీలను ఈ కింది తేదీలలో నిర్వహిస్తారు.

బాలికలకు గేమ్స్ అథెటిక్స్, 18 వ తేదీ నుంచి, పురుషులకు, బాలురకు అటలు 22వ తేదీనుంచి, బాలురకు, పురుషులకు ఎథెటిక్స్ 26, 27వ తేదీలలో.

పిల్లలందరిచేత పాల్గొనబడిన పోటీలలో ఎంట్రీలను, ప్రవేశరుసుంను పంపాలని, జిల్లా స్పోర్ట్స్ కౌన్సిల్ పి.బి. నెం 102. కాకినాడ-2 కు 12వ తేదీనాటికి చేరునట్లుగా పంపవలెను.

బాలికల విషయంలో 16వ తేదీలోగా పంపవలెను. బాలికలకు ప్రవేశరుసుం లేదు.

అలెప్పి జిల్లాలో వర్షాభావంవల్ల 17 వేల ఎకరాలలో వరిపంట దెబ్బతిన్నాయని, దుర్భిక్ష పరిస్థితులు నెలకొనే సూచనలు కన్పిస్తున్నాయని అలెప్పి వార్త.

"సోమశిల ప్రాజెక్టుపై పని 1969 లో ప్రారంభంకావచ్చు"

నెల్లూరుజిల్లా దుర్భిక్ష ప్రాంతాల పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) కందుకూరు డిసెంబరు 8—

సోమశిల ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాథమిక కార్యక్రమాలను 1969 లో చేపట్టవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

నెల్లూరు జిల్లాలోని దుర్భిక్ష ప్రాంతాలలో పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రికి పెద్దమంది మీమ పరిస్థితులను వివరిస్తూ మెమొరాండంలను సమర్పించారు.

అంతకుముందు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, అటవీశాఖ మంత్రి శ్రీ చెంచురామనాయుడు తిరువతినుంచి నిన్న ఉదయం పొదిలి చేరుకొన్నారు.

శ్రీయుతులు చంద్రశేఖరరెడ్డి, ఎస్. శ్రీనివాసులురెడ్డి, ఎస్. వి. కృష్ణారెడ్డి, వి. రామచంద్రారెడ్డి, పి. వెంకటరెడ్డి ఎమ్మెల్యేలు అసెంబ్లీ సభ్యులు, అధికారులు, ప్రముఖులు ముఖ్యమంత్రి బృందానికి స్వాగతం చెప్పారు.

కోట సమితి ప్రాంతంలో మరు, గూడూరు తాలూకాలలోను దుర్భిక్ష పరిస్థితులను గురించి కోట సమితి అధ్యక్షుడు ఒక మెమొరాండం సమర్పించారు.

విమ్మట ముఖ్యమంత్రి బృందం పెంకటాచలం వెళ్ళారు.

సమితి అధ్యక్షుడు శ్రీ రామిరెడ్డి శశరథ రామిరెడ్డి, సభ్యులు ముఖ్యమంత్రి బృందానికి స్వాగతం చెప్పారు.

దుర్భిక్ష పరిస్థితులను గురించి, కనుపూడు కాలువ పునరుద్ధరణ అవసరతను గురించి, సోమశిల ప్రాజెక్టు నిర్మాణం గురించి మెమొరాండం సమర్పించారు.

ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ 1969 లో సోమశిల ప్రాజెక్టు ప్రాథమిక కార్యక్రమాలు చేపట్టవలసి అవకాశం కలదని, వ్యవసాయపు అవసరాల నిమిత్తం ఈ నెలాఖరులోగా పెద్ద గ్రామాలలో ఇనివరకు దరఖాస్తులు చేసినవారికి విద్యుత్ శక్తి సరఫరా చేయబడుతుందని చెప్పారు.

ఈ ప్రాంతంలో దుర్భిక్ష పరిస్థితుల నివారణకు సమితి అధ్యక్షులు, సభ్యులు, జిల్లా సహకారులు, ఇతర అధికార, అనధికార ప్రముఖులు సహకారకార్యక్రమాలను ప్రారంభించడం ద్వారా తీవ్ర కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆంతరంగిక భేదాలను విస్మరించి, దుర్భిక్ష పరిస్థితుల నివారణకు పట్టుదలతో కృషి చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

పరిస్థితి కష్టంగా వున్నదని, ప్రజలు అత్యధిక్యాసంతోషం, ధైర్యంతోను ఈ క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనాలని. ప్రభుత్వానికి సహకారాన్ని అందజేయాలని ఆయన చెప్పారు.

రాపూరు, పడలకూరు సమితి అధ్యక్షులు కూడా తమ ప్రాంతాలలో దుర్భిక్ష పరిస్థితులను గురించి విజ్ఞప్తి పత్రాలు సమర్పించారు.

శ్రీ అనంతనంజీవిరెడ్డి, కలెక్టర్ పోలీసు సూపరింటెండెంటు, తదితర అధికారులు, అనధికార ప్రముఖులు కూడా ఈ సందర్భంలో హాజరయ్యారు. మెకూటాలనుంచి ముఖ్యమంత్రి బృందం కావలి వెళ్ళింది.

అఖిలభారత తెలుగు రచయితల నాల్గవ మహాసభలు

హైదరాబాద డిసెంబరు 8 — మే నెల చివరగాని జూన్ మొదటివారంలో గాని అఖిలభారత తెలుగు రచయితల నాల్గవ సభలో జరుగనున్నవని సమాచారం కార్యదర్శి శ్రీ బోయిలపాటి సాంబశివరావు తెలియజేశారు.

విపణివీథి

విజయవాడ, డిసెంబరు 8—

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రాము	470.00
" 10 గ్రాములు	4.80

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	510.00
పాలకొల్లులో	400.00
అమలాపురంలో	470.00

ధాన్యం (కొత్తవి)

అక్కుబియ్యం	34.50
నెంబర్లు	41.25

నియ్యం (కొత్తవి)

అక్కుబియ్యం	72.69
నెంబర్లు	88.42

అపరాలు

కందులు	150.00
మినుములు	140.00
పెసలు	120.00
శనగలు	200.00
వేరుశనగకాయలు	97.82
వేరుశనగ పప్పు	150.00
వేరుశనగ నూనె	308.80

మద్రాసు మార్కెట్ (ఓపెనింగ్)

మద్రాసు, డిసెంబర్ 8—

వేరుశనగ నూనె	315.00
వేరుశనగ పిండి	38.00
వేరుశనగపప్పు	123.00
ఆముదపు నూనె	315.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, డిసెంబర్ 8—

శ్రీ కె. జయప్రకాశ్‌రామ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. బోర్డు నెం. (43889)

[ధరలు 100 కె. జి. లకు]

వరుపు	190.00	255.00
కందులు	180.00	165.00
ఎర్ర కందులు (తిప్పవి)	140 00	145.10
పెసలు	130.00	13[illegible].00
మినుములు	143.00	14[illegible].00
శనగలు	130.00	105.00
ఉలవలు	65.00	66 00
వెల్లం	168 00	185.00

ధరల పెరుగుదల నిరోధం

ప్రభుత్వం సాధ్యమైనంతలేక పోతున్నందుకు పేమర్క

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 8— రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర శాఖ శ్రీ బి. వి. రమణయ్య ఎం. ఎల్. ఎ. అధ్యక్షతన ఈమధ్య సమావేశమైనప్పుడు ప్రభుత్వం ధరలను అదుపు చేయలేక పోతున్నందుకు పాతకాలపుపీజాను, బన్ను రెట్లను హెచ్చించినందుకు విమర్శించింది. పెంచినట్టి బియ్యం, ఇతర జీవితావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించవలసిందిగా రిపబ్లికన్ పార్టీ ప్రభుత్వాన్ని కోరింది.

ఆకాశవాణి

విజయవాడ కేంద్రం ప్రత్యేక కార్యక్రమాలు

విజయవాడ డిసెంబరు 8— ఆకాశవాణి, విజయవాడ కేంద్రం రేపు తొమ్మిదవ వేడి రాత్రి 9.15 గంటలకు ఆంధ్ర యూనివర్సిటీ స్నాతకోత్సవం నిర్వహిస్తుంది. భారత ఉపరాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి స్నాతకోత్సవాన్ని ప్రసారం చేస్తుంది.

ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ విశాఖపట్నం, విజయవాడల పర్యటనసందర్భంలో ఏర్పాటుచేసిన సభాకార్యక్రమం నిర్వహణను వారు ఈ రాత్రి 8.30 గంటలకు రేడియోద్వారా ప్రసారం చేస్తారు.

పెసలు	60.00	80.00
మిర్చి	145.00	200.00
చింతపండు	250.00	425.00
ఉల్లిగడ్డలు	26.00	31.00
గోధుమలు	165.00	175.00
కుసుమలు	88.00	90.00
నువ్వులు	185.00	210.00
ఇలాతి పలుకులు చిన్నవి	118.00	122.00
ఇలాతి పలుకులు పెద్దవి	160.00	175.00
ఆముదాలు	142.00	145.00
పత్తి గింజలు	62.00	63.00
పెద్ద కందిపప్పు	280 00	238.00
చిన్న కందిపప్పు	215.00	228.00

ఎప్పుడు వస్తాయో తెలియని, వర్షాలని గురించి అతను చింతించ నవసరం లేదు... పెరడుకంటె అతని దగ్గర కిర్లోస్కర్ డీసెల్ ఎంజిన్ పంపింగ్ సెట్ వుంది. అది అతనికి ఆశాభంగమును కలుగజేయదు.

కిర్లోస్కర్ డీసెల్ ఎంజిన్‌లు వీటికి ప్రసిద్ధికెక్కినవి:

- సునాయాసంగా స్టార్ట్ అవడం
- పొడవకుండా పనిచేయుట
- వాడకపు ఖర్చు తక్కువ
- విడి భాగములు లభించుట
- దేశమంతటా డీలర్లు వుండడం
- అమ్మకం తరువాత సర్వీసు

అతని నమ్మకము...



కిర్లోస్కర్ డీసెల్ ఎంజిన్ మాత్రమే రక్షణ నమ్మకమును కలుగజేస్తుంది

తయారు చేయువారు: కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్ లి.

రిజిస్టర్డ్ ఆఫీసు: ఎల్విన్‌స్టన్ రోడ్, కర్కీ, పూనా-3 (ఇండియా)

GO: 6731 TEL

ఇతర వివరాలకు మీకు సమీపంలోవున్న మా అనుమతిపొందిన డీలరును సంప్రతించండి లేదా వ్రాయండి.

డిస్ట్రిబ్యూటర్లు: గంటి అండ్ కం. ప్రై. లి., 128 మహాత్మాగాంధి రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్-3.

డీలర్లు. 1. మెస్సర్స్ తెలంగాణా ట్రేడర్స్, జయప్రకాశ్ నారాయణ్ రోడ్డు, వరంగల్ — స్టేషన్‌రోడ్, కరీంనగర్. 2. మెస్సర్స్ జాగార్లమూడి సేల్స్, సుకూన్ రోడ్డు, సిద్దిపేట — గాంధి రోడ్డు, ఖమ్మం. 3. మెస్సర్స్ సిద్ధార్థ ఎంటర్‌ప్రైజెస్, 7-4-304, రేసిరోడ్డు, నిజామాబాద్. 4. మెస్సర్స్ కిర్లోస్కర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్. 5. మెస్సర్స్ నిజామాబాద్ ఇండస్ట్రియల్ ఏజన్సీస్, 2-2-122, న్యూ బస్ స్టాండు రోడ్డు, మహబూబ్ నగర్. 6. మెస్సర్స్ సాగర్ ఏజన్సీస్, నిర్మల్ జిల్లా, అదిలాబాద్.

డిస్ట్రిబ్యూటర్లు: కిర్లోస్కర్ బ్రదర్స్ లి., 338/243, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్-3.

డీలర్లు: (1) శ్రీ కుసుమ హరినాథ్ ఇంజినీరింగ్ కం., జగన్నాథ్‌నగర్, విజయనగరం-1. ద్రాంచి: శ్రీకాకుళం — మెయిన్ రోడ్డు, రాజమండ్రి — పాత మునిసిపల్ ఆఫీస్ రోడ్, విజయవాడ-1 — మునిసిపల్ బిల్డింగ్, కర్నూలు. (2) ప్రభుత్వాలేలు ఇంజినీరింగ్ కం., మెయిన్ రోడ్, కాకినాడ-1. (3) వీరభద్ర బదర్స్ పొండ్రి, బసవిరెడ్డి పేట, నిడదవోలు, పశ్చిమగోదావరి జిల్లా. (4) శివ ఇంజినీరింగ్ కం., స్టేషన్‌రోడ్, గుంటూరు-1 ద్రాంచి సరిపాలాపురం పేట జిల్లా గుంటూరు. (5) రెడ్డి అండ్ కం. 1) రైల్వే స్టేషన్ రోడ్డు, కాడపత్రి, జిల్లా అనంతపురం. 2) సూపర్ రోడ్, ఒంగోలు. (6) ఆంధ్రవడేక్ కంపెనీ, దుర్గాభవన్, రాజా ఎదురోడ్డు, సికింద్రాబాద్-3. (7) ఆర్వీ & కంపెనీ, హెచ్. 2, 3, కిస్టూరి రంగ అయ్యంగార్ రోడ్డు, మద్రాసు-18, ద్రాంచి: 22113, లాన్సులెట్ స్ట్రీట్, మిట్టూరు, కర్నూలు.

పత్రికలు... ప్రజలు ప్రశంసిస్తున్నా... విజయవాడ-శేష్‌మహల్ వైజాగ్-శ్రీసరస్వతి లో నవకేతన్‌వారి... 2 వ వారం

మ్యూయిల్ తోఫ్

ఈస్ట్‌మన్‌కలర్

దేవానంద్-వైజయంతిమాల-పద్మశ్రీ అశోక్‌కుమార్

దర్శకత్వం విజయానంద్

సంగీతం యస్.డి.బర్మన్

రాబుల్ తేజస్

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada, Editor: Mullapudi Venkateswara Rao